నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శనివారం | 25 మే 2024 పేజీలు 8

# నిబంధనల ప్రకారం ఓట్ల లెక్కింపు


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి.సృజన

- ఉదయం 7 గంటలకే విధులలో ఉండాలి
- జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన

**కర్నూలు, మేజర్ న్యూస్ బ్యూరో :**
ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం కౌంటింగ్ విధులను జాగ్రత్తగా, పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన అధికారులను ఆదేశించారు. శుక్రవారం కర్నూలు మండలం దిన్నెదేవరపాడు గ్రామంలోని జిఆర్సి కన్వెన్షన్ హాలులో సాధారణ ఎన్నికలు-2024 కౌంటింగ్ నిర్వహణ కోసం కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లకు ఉదయం, సాయంత్రం రెండు సెషన్ లలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.రెండు సెషన్ లలో మొత్తం 1174 మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.60 టేబుళ్లను ఏర్పాటు చేసి, ప్రతి టేబుల్‌కు మిగతా 2లో

# ఉడికిస్తున్న ఉక్కపోత


ఎండలో నడుచుకుంటున్నవెళ్లుతున్న ప్రజలు (ఫైల్‌ఫోటో)



- వాతావరణంలో హెచ్చు తగ్గులు
- మళ్లీ పెరుగుతున్న ఎండ తీవ్రత
- తుఫాన్ ప్రభావం కారణంగా తేలికపాటి వర్షాలు



**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ఉక్కపోత ఉడికిస్తోంది. గాలిలో తేమ శాతం పూర్తిగా తగ్గిపోయింది. కరెంటు కోతలు మరింత ఇబ్బంది పెడుతున్నాయి. పగటి పూట ఉష్ణోగ్రతలు వారం రోజులుగా మళ్లీ పెరిగిపోయాయి. వాతావరణంలో హెచ్చుతగ్గులు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. తుపాన్ ప్రభావం కారణంగా అప్పుడప్పుడూ వర్షాలు కురుస్తున్నా వాతావరణంలో వేడి తగ్గలేదు. 45 డిగ్రీలకు పైబడి పెరిగిన ఎండలు 36 డిగ్రీలకు తగ్గి ఇప్పుడు మళ్లీ 42 డిగ్రీలకు చేరుకున్నాయి. మిగతా 2లో

## "ఒక రోజు మహారాజు" తీర్పు కోసం

# ఎదురు చూపులు


ఓట్ల లెక్కింపు నిర్వహిస్తున్న దృశ్యం (ఫైల్‌ఫోటో)

- డోన్ నియోజకవర్గంలో 21 రౌండ్లలో ఓట్ల లెక్కింపు
- మధ్యాహ్నం మూడు గంటల తరువాతే తుది ఫలితం
- ఎవరు గెలుస్తారో తెలుసుకోవాలని జనంలో ఉత్కంఠ

**డోన్, మేజర్‌న్యూస్:** డోన్ నియోజకవర్గంలో "ఒక రోజు మహారాజు" గా పేరొందిన ఓటరు మహాశయులు ఇచ్చిన తీర్పు ఏంటన్న విషయం తెలుసుకోవడం కోసం సర్వత్రా ఎదురు చూస్తున్నారు. ఈ నెల 13న పోలింగ్ పూర్తి కాగానే అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈవిఎంలను నంద్యాలలోని ఓట్ల లెక్కింపు కేంద్రానికి తరలించారు. నాటి నుంచి స్ట్రాంగ్ రూంలలో భద్రపర్చిన ఈవిఎంలను అధికారులు కంటికి రెప్పలా కాపాడుతున్నారు. వీటిలో నిక్షిప్తమైన ఓట్లను జూన్ 4న లెక్కించనున్నారు. ఇందుకోసం అధికారులు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక వైపు రాజకీయ పార్టీల నుంచి ఓట్ల లెక్కింపునకు హాజరయ్యే ఏజెంట్లకు పాసుల జారీకి రంగం సిద్ధం చేస్తుండగా మరో వైపు ఓట్ల లెక్కింపులో పాల్గొనే అధికారులు, సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా డోన్ శాసన సభా నియోజకవర్గంలో ఓట్ల లెక్కింపునకు సన్నాహాలు చేస్తున్నారు. నియోజకవర్గంలో మొత్తం 2,27,351 మంది ఓటర్లు ఉండగా వీరిలో 82.76శాతం మంది మిగతా 2లో


పోలింగ్ బూతులో ఓట్లు వేయడానికి వచ్చిన ఓటర్లు (ఫైల్‌ఫోటో)

## జగన్ సిఎం కావాలంటూ

# చండీయాగం

- భక్తి శ్రద్ధలతో నిర్వహించిన బివై. రామయ్య
- పాల్గొన్న వైకాపా శ్రేణులు

2లో


రాజశ్యామల చండీ హెూమం నిర్వహిస్తున్న మేయర్ బి వై రామయ్య

## ప్రశాంతంగా

# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు


పరీక్షలు రాసేందుకు వచ్చిన విద్యార్థులు

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లాలో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని ఆర్ఐఓ గురువయ్యశెట్టి తెలిపారు. ఉదయం 9గంటలకు ప్రారంభమైన మొదటి సంవత్సరం పరీక్షలకు 3,788 మంది హాజరు మిగతా 2లో

## అడ్డగోలుగా భవంతుల నిర్మాణం..

# అవస్థల్లో మంత్రాలయం

- నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు
- శ్రీ రాఘవేంద్రుని సాక్షిగా .. భక్తులను దోచుకునే వసతి భవనాలు
- ఊరు చెంతనే ఏరున్నా.. త్రాగు నీరు అందని వైనం
- అపరిశుభ్రతకు వలయం.. ట్రాఫిక్ సమస్య జఠిలం

3లో



# నిబంధనల ప్రకారం ఓట్ల లెక్కింపు

(మొదటి పేజి తరువాయి)




10మందితో ప్రాక్టికల్‌గా ఈవీఎంలలో కొన్నిఓట్లు వేయించి వాటిని ఎలా లెక్కించాలి అన్న అంశంపై శిక్షణ ఇచ్చారు. పోస్టల్ బ్యాలెట్‌కి సంబంధించి వ్యాలిడ్, ఇన్వాలిడ్ అన్న అంశాలను ఉదాహరణల తోవివరించారు. అలాగే ఈటిపిబిఎస్ ప్రొసీజర్ ను గురించి కూడా వివరించారు. కౌంటింగ్ సిబ్బంది ఎలా కౌంటింగ్ చేస్తున్నారు అని ప్రతి టేబుల్ దగ్గరికి వెళ్లి కలెక్టర్ పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 4వ తేదిన ఉ.8.గం.లకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుం దని, కౌంటింగ్ విధులు నిర్వహించే సిబ్బంది ఖచ్చితంగా కౌంటింగ్ రోజున ఉదయం 7 గంటలకే రాయలసీమ యూనివర్సిటీ లోని కౌంటింగ్ హాల్ లో విధులలో ఉండాలని అందుకు గాను కౌంటింగ్ రోజున ఉ.5.గం.లకు కలెక్టరేట్ వద్ద సిబ్బంది కొరకు బస్సులను ఏర్పాటు చేసి రాయలసీమ యూనివర్సిటీకి చేర్చే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ రోజున ఏ విధంగా అయితే బాధ్యతతో విధులు నిర్వహించారో, అంతకంటే ఎక్కువ బాధ్యతతో కౌంటింగ్ రోజున విధులు నిర్వహించాలని కలెక్టర్ సం బంధిత అధికారులను ఆదేశించారు.కౌంటింగ్ విధులు నిర్వహించు టకు గాను కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ సూపర్వైజర్, మైక్రో అబ్జర్వర్లను గుర్తించడం జరిగిందని, ఈ నెల 27వ తేదిన జరిగే మొదటి ర్యాండమైజేషన్ లో కౌంటింగ్ సూపర్ వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ సూపర్ వైజర్ ఎవరనే విషయం తెలుస్తుందన్నారు. జూన్ 2వ తేదిన జరిగే రెండవ ర్యాండమైజేషన్ ద్వారా ఏ అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయించడం జరిగిందనే విషయం తెలుస్తుందన్నారు. జూన్ 4వ తేదీ ఉదయం 5.30 గంటలకు జరిగే ర్యాండమైజేషన్ ద్వారా కౌంటింగ్ కేంద్రాలలో ఏ టేబుల్‌కి కేటాయించబడారనే విషయం తెలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ కోసం రాయలసీమ యూనివర్సిటీలో అసెంబ్లీ, పార్లమెంట్ కౌంటింగ్ కేంద్రాల కొరకు వేరువేరుగా కౌంటింగ్ హాల్ లను ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి కౌంటింగ్ హాల్ లో పార్లమెంట్ కి 14 టేబుల్స్, అసెంబ్లీకి 14 టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కౌంటింగ్ హాల్‌లో ఏ విధంగా ఈవిఎమ్, పోస్టల్ బ్యాలెట్ కౌంటిం గ్ ప్రక్రియ చేయాలనే విషయాలను ప్రాక్టికల్ గా చూపించుట కొరకే ఈరోజు శిక్షణ తరగతి కార్యక్రమంలో ఏర్పాటు చేసిన టేబుల్స్ మీద వాటికి సంబంధించిన కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ యంత్రాలను ఏర్పాటు చేసి ప్రాక్టికల్ గా శిక్షణ ఇవ్వడం కొరకే ఈరోజు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. కౌంటింగ్ సమయంలో రౌండ్ వారిగా వివరాలను ఏజెంట్లకు వినపడేలా కౌంటింగ్ సిబ్బంది చదవాలని, మైక్రో అబ్జర్వర్లు కూడా వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి రౌండ్ పూర్తి అయిన వెంటనే ఏజెంట్లతో సంతకాలు తీసుకో వాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి పార్లమెంటుకు గ్రీన్ కవర్స్, అసెంబ్లీకి పింక్ కవర్స్ టేబుల్స్ మీద ఉంచుతామన్నారు. మొదటిగా సదరు కవర్ ఎన్నికల కమీషన్ వారు ఇచ్చినదా కదా ? బ్యాలెట్‌కు సంబంధించి అటెస్టేషన్ చేసిన అధికారి సీల్, సంతకం, డిక్లరేషన్, సీరియల్ నెంబర్, ఓటర్ సంతకం ఉందా సీరియల్ నెంబర్ మ్యాచ్ అవుతుందా లేదా అని ప్రాథమిక నిర్ధారణ చేసుకో వాలని కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ పూర్తి అయ్యేంతవరకు కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్లు కౌంటింగ్ కేంద్రాలలో అందుబాటు లో ఉండాలని కలెక్టర్ సూచించారు.పాణ్యం రిటర్నింగ్ అధికారి/ జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, ఆదోని రిటర్నింగ్ అధికారి /సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఈవిఎమ్, వివి ప్యాట్ యంత్రా ల్లో అడ్రస్ ట్యాగ్, పింక్ పేపర్ సీల్, గ్రీన్ పేపర్ సీల్, కౌంటింగ్ ఏ విధంగా చేయాలనే అంశం మీద, మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ ఈవిఎమ్, వివి ప్యాట్ యంత్రాల్లో అడ్రస్ ట్యాగ్, పింక్ పేపర్ సీల్, గ్రీన్ పేపర్ సీల్, కౌంటింగ్ ఏ విధంగా చేయాలనే అంశం మీద, పత్తికొండ రిటర్నింగ్ అధికారి/ఆర్డీఓ రామలక్ష్మి టాబులేషన్ మీద, డిఆర్డిఏ పిడి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి సలీం భాష పోస్టల్ బ్యాలెట్ ఓట్ల మీద, ఎ పి ఐ ఐ సి జోనల్ మేనేజర్ సోమశే ఖర్ రెడ్డి మైక్రో అబ్జర్వర్ల విధుల గురించి హాజరైన కౌంటింగ్ సిబ్బందికి విధుల మీద శిక్షణ కల్పించారు.సమావేశంలో అసిస్టెం ట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ మధుసూదన్ రావు, కోడుమూరు రిటర్నింగ్ అధికారి శేషిరెడ్డి, ఎమ్మిగనూరు రిటర్నింగ్ అధికారి చిరంజీవి, ఆలూరు రిటర్నింగ్ అధికారి రామునాయక్, మంత్రాలయం రిటర్నింగ్ అధికారి మురళీ, నోడల్ అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, కౌంటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

### "ఒక రోజు మహరాజు"

# తీర్పు కోసం ఎదురు చూపులు

(మొదటి పేజి తరువాయి)

1,88,153 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో పురుషులు 93,766, మహిళలు 94,387 మంది ఉన్నారు. ఇక ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు1981 మంది కూడా ఓటు వేసి ఎన్నికల విధులు నిర్వహించారు. కాగా నియోజకర్గంలో మొత్తం 481 మంది సర్వీసు ఓటర్లు ఉన్నారని అధికారులు తెలిపారు. వీరంతా పారా మిలిటరీ, త్రివిధ దళాలలో పని చేస్తున్నారని వారికి బ్యాలెట్ పేపర్లు పంపామని వారు స్పష్టం చేశారు. వారు ఓటు వేసి తిరిగి వాటిని పోస్టు ద్వారా పంపుతారని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు రోజు ఉదయం 7గంటల వరకు పోస్టు ద్వారా వచ్చిన ఓట్లను మొత్తం పరిగణనలోకి తీసుకుంటామన్నారు.

**14 టేబుళ్లు, 21 రౌండ్లు..:** ఓట్ల లెక్కింపు కోసం 14టేబుళ్లను ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. డోన్ నియోజకవర్గంలో మొత్తం 291 పోలింగు బూతుల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునే వెసులుబాటు కల్పించామని వివరించారు. వీటిలో ఏర్పాటు చేసిన ఈవిఎంలలోని ఓట్లను 21రౌండ్లలో లెక్కిస్తామని తెలిపారు. మొదట పోస్టల్ బ్యాలెట్, ఆ తరువాత సర్వీసు ఓట్లు లెక్కించి అవి పూర్తయిన వెంటనే ఈవిఎంలలో నిక్షిప్తమైన ఓట్లను లెక్కించనున్నారు. ఉదయం 8గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమైతే ఈవిఎంల లెక్కింపు కార్యక్రమం ఉదయం 9గంటల తరువాతే ప్రారంభమవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈవిఎంలో ఓట్ల లెక్కింపు ఒక రౌండు పూర్తి కావడానికి సగటున 20నిమిషాలు పడుతుందని భావిస్తున్నారు. ఈ లెక్కన ఓట్ల లెక్కింపు పూర్తి కావడానికి సుమారు 6గంటల సమయం పడుతుందని అంచనా వేస్తున్నారు. దీని ప్రకారం తుది ఫలితం వెల్లడయ్యేందుకు మధ్యాహ్నం 3గంటలు అవుతుందని అధికారులు తెలిపారు.

**చనుగొండ్ల బూతు నుంచి ప్రారంభం.. గొర్లగుట్ట బూతుతో ముగింపు..:** ఓట్ల లెక్కింపు ప్రక్రియ డోన్ మండలంలోని చనుగొండ్ల గ్రామానికి చెందిన 1వ పోలింగ్ స్టేషను నుంచి ప్రారంభించనున్నారు. 21వ రౌండులో గొర్లగుట్ల గ్రామంలోని 291వ పోలింగు బూతులోని ఈవిఎంలలో నిక్షిప్తమై ఉన్న ఓట్లను లెక్కించడం ద్వారా ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగియనుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. చివరి రౌండులో 11పోలింగు బూతులు మాత్రమే ఉన్నాయి. దీని కారణంగా చివరి రౌండులో అతి తక్కువగా 7258 ఓట్లు మాత్రమే లెక్కించాల్సి ఉంటుంది. ఇక అత్యధికంగా 16వ రౌండులో మొత్తం 10,680 ఓట్లు ఉన్నట్లు అధికారులు జారీ చేసిన పోలింగు అయిన ఓట్ల వివరాలను బట్టి తెలుస్తోంది.

**కౌంటింగుకు 18 మంది ఏజెంట్లకు అనుమతి :** డోన్ నియోజకవర్గ ఓట్లను లెక్కించడానికి ఏర్పాట్లు చేస్తున్న అధికారులు పోటీ చేసిన అభ్యర్థుల తరపున ఒక్కో అభ్యర్థి 18 మంది ఏజెంట్లను నియమించుకునే వెసులుబాటు కల్పించారు. వీరిలో 14 మంది టేబుళ్ల వద్ద ఓట్ల లెక్కింపును పర్యవేక్షిస్తారని మరో నలుగురు లెక్కింపు కేంద్రానికి సమీపంలో ఉంటూ అవసరమైతే ఏదో ఒక టేబుల్ వద్ద ఉన్న సహచర ఏజెంటుకు రిలీవర్‌గా వెళ్లవచ్చని తెలుస్తోంది. వీరెవరూ ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి సెల్‌ఫోన్లను తీసుకెళ్లేందుకు అనుమతి లేదని అధికారులు తెలిపారు. ప్రతి రౌండు ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనే ఆయా ఫలితాలను మొదట ఎన్నికల కమిషన్‌కు పంపుతామని ఆ తరువాతే ప్రజలకు తెలియజేస్తామని వెల్లడించారు. అంత వరకు లెక్కింపు వివరాలు బయటకు వెళ్లడానికి నిబంధనలు అంగీకరించవని స్పష్టం చేశారు. కాగా ఓట్ల లెక్కింపు సందర్భంగా డోన్ నియోజకవర్గంలో జూన్ 15వ తేదీ వరకు 144వ సెక్షన్, పోలీసు యాక్టు అమలులో ఉంటుందని తెలిపారు. ఎలాంటి అలజడి లేకుండా ఎన్నికల ప్రక్రియను ముగించడానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఉడికిస్తున్న ఉక్కపోత

(మొదటి పేజి తరువాయి)

ప్రతి రోజూ ఒక డిగ్రీ ఉష్ణోగ్రత పెరుగుతోంది. ఈ నెల 7వ తేదీన 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా ద్రోణి ప్రభావంతో 19వ తేదీ నాటికి పగటి ఉష్ణోగ్రతలు 36 డిగ్రీలకు పడిపో యాయి. దీంతో ప్రజలకు కాసింత ఉపశమనం దక్కింది. ఆ తర్వాత నుండి ప్రతి రోజూ ఒక డిగ్రీ చొప్పున 20వ తేదీన 37.5, 21వ తేదీన 38.7, 22వ తేదీన 39 డిగ్రీలకు, 23వ తేదీన 40.1 డిగ్రీలకు, 24వ తేదీన (శుక్రవారం) 41.4 డిగ్రీలకు వాతావరణంలో వేడి పెరిగింది. శుక్రవారం సాయంకాలం తేలికపాటి వర్షం కురిసింది. దీంతో ఉక్కపోత మరింత పెరిగింది. వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకోవడం, మునుపెన్నడూ లేని విధంగా పగలు, రాత్రి అన్న తేడా లేకుండా ఉష్ణోగ్రతలు 45 నుండి 47 డిగ్రీల వరకు చేరుకోవడంతో ఎయిర్ కూలర్లు, ఎయిర్ కండిషనర్లకు డిమాండ్ బాగా పెరిగింది. ఏసీలు కూడా ఇప్పుడు నిత్యా వసరంగా మారాయి. ఈ ఏడాది నిరుటితో పోలిస్తే ఏసీల విక్రయాలు రెండింతలు పెరిగినట్లు వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. జూన్ మొదటి వారం తర్వాతే వాతావరణం చల్లబడుతుందని భావిస్తున్నారు.

# జగన్ సిఎం కావాలంటూ చండీయాగం

(మొదటి పేజి తరువాయి)

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** జగన్మోహన్‌రెడ్డి మరోమారు సిఎం కావాలని ఆకాంక్షిస్తూ కర్నూలు నగర మేయర్, కర్నూలు పార్లమెంట్ వైకాపా అభ్యర్థి బివై రామయ్య శుక్రవారం తన క్యాంప్ కార్యాలయ ఆవరణలో శ్రీరాజశ్యామల చండీయాగం నిర్వహించారు. వేదపండితులు వేదమం త్రోచ్చారణ మధ్య అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. శ్రీ రాజశ్యామల చండీయాగంలో బివై రామయ్య దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఎన్నికల్లో 175కు 175 అసెంబ్లీ సీట్లు, 25 పార్లమెంట్ స్థానాల్లో వైకాపా అభ్యర్థులు గెలవాలని ఈ యాగం చేసినట్లు బివై రామయ్య చెప్పారు. యాగఫలితంగా జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరుకున్నానని ఆయన తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నా, సకల వర్గాలు సుఖసం తోషాలతో ఉండాలన్నా జగన్మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆయన అన్నారు. ఐదేళ్ల పాలనలో పేద ప్రజల గుండెల్లో జగన్ గూడు కట్టుకున్నాడని, ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా మారి బాధ్యతలు పంచుకున్నాడని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఈ ఎన్నికల్లో ఓటింగ్ శాతం భారీగా పెరగడం వెనుక ముఖ్యమంత్రి జగన్‌ను మరోమారు ఆ పీఠంపై కూర్చోబెట్టాలన్న ప్రజల తపన ఉందని ఆయన చెప్పారు.

# ప్రశాంతంగా ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు

(మొదటి పేజి తరువాయి)



పరీక్షలు రాసేందుకు వచ్చిన విద్యార్థులు

కావాల్సి ఉండగా 3,611మంది హాజరయ్యారు. 177మంది గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం ప్రారంభమైన ద్వితీయ సంవత్సరం పరీక్షకు 980 మంది హాజరుకావాల్సి ఉండగా 897మంది హాజరైనట్లు తెలిపారు. 83మంది గైర్హాజరైనట్లు తెలిపారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగలేదని వివరించారు.

# అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపాలి

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** పోలీసులు ప్రభుత్వయంత్రాంగం, రాజకీయ మొహమాటానికి తావు లేకుండా సంఘ విద్రోహశక్తుల పట్ల కఠినంగా వ్యవహరించానలి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళా ఐక్యవేదిక కర్నూలు నగర అధ్యక్షురాలు మీసాల సుమలత కోరారు. శుక్రవారం నగరంలోని 48వవార్డు రోజావీధిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసులు, అధికార యంత్రాంగం కలిసికట్టుగా అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపాలన్నారు. అప్పుడే సమాజంలో శాంతిభద్రతలు మెరుగుపడతాయన్నారు. నిష్పక్షపాతంగా వ్యవహరిస్తే న్యాయస్థానాలు, ప్రజల మద్దతు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణమ్మ, శేషమ్మ, శంకరమ్మ, గోవిందమ్మ, వెంకటలక్ష్మమ్మ పాల్గొన్నారు.



# తారకరామా .. మేము చేసిన పాపమేమి..!!

**ఎమ్మిగనూరు కూరగాయల మార్కెట్లో దుర్గంధం**
**రోగాలు కొని తెచ్చుకుంటున్న వ్యాపారులు**
**ముక్కు మూసుకొని వినియోగదారుల కొనుగోలు**



**ఎమ్మిగనూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** తారకరామా కూరగాయల మార్కెట్ దుర్గందానికి నిలయంగా మారింది.. ఎమ్మిగనూరు మున్సిపల్ అధికారుల చోద్యం చూస్తుండటం వల్ల.. రోజువారి పాడైపోయిన కూరగాయలు.. ఆకుకూరలు అక్కడి నుంచి తొలగించకపోవడంతో అక్కడి వ్యాపారులు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని వాపోతున్నారు. అంతేకాక మార్కెట్ కు వెళ్ళిన వినియోగదారులు కూడా ముక్కు మూసుకుని ఊపిరి భిగ పట్టుకుని అక్కడ కొనుగోలు చేసే పరిస్థితి నెలకొంది.. శానిటరీ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని వాపోతున్నారు అక్కడి వ్యాపారాలు.. మున్సిపల్అధికారులకు కుంటి సాకులు చెప్పి తప్పించుకుంటున్నారని మదన పడుతున్నారు.. తారకరామా.. పది రోజులుగా మేము చేసిన పాపమేంటని బోర్డు వెనకాలనే ఉన్న మసాలా వ్యాపారులు, కూరగాయల వ్యాపారాలు.. ఆకుకూరలు వ్యాపారాలు చాలా మంది ఇటీవల వాంతులు,విరేచనాలతో ఆస్పత్రిలో పాలు అయినట్టు తెలుపుతున్నారు. కూరగాయల మార్కెట్లో ఆక్రమణలు అరికట్టరు. సమస్యకు వలయంగా మారిన పారిశుద్ధ్యం తొలగించరు.. పట్టణ మున్సిపాలిటీలో ఇంతకు పారిశుద్ధ్య శాఖ పని చేస్తుందా లేదా అన్న ఆరోపణలు మాత్రం చవిచూస్తూ వస్తుంది.. ఇక్కడ అంతా తానే చూసుకుంటున్న మున్సిపల్ కమిషనర్ బాధ్యతగా తీసుకొని తారకరామ కూరగాయల మార్కెట్లో ఉన్న పారిశుద్ధ సమస్యను తీర్చాలని వ్యాపారులు, వినియోగదారులు కోరుతున్నారు.

# పండ్లతోటల సాగుకు రైతులను ప్రోత్సహించాలి- ఎపిడి అన్వరబేగం


సమావేశంలో మాట్లాడుతున్న ఎపిడి అన్వర బేగం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం కింద రైతులుపండ్లతోటలను సాగుచేసేలా ఉపాధిహామి పథకం సిబ్బంది అవగాహన కల్పించి ప్రోత్సహించాలని ఎపిడి అన్వర బేగం, హార్టికల్చర్ ప్లాంటేషన్ మేనేజర్ నంద కుమార్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆత్మకూరు, కొత్తపల్లి, పాములపాడు, వెలుగోడు మండలాకు చెందిన ఉపాధిహామి పథకం సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎపిడి, ఆర్టికల్చర్ ప్లాంటేషన్ మేనేజర్‌లు మాట్లాడుతూ నంద్యాలకు జిల్లాకు 6300 ఎకరాలు సాగు చేయాలని ఇప్పటికి 3వేల ఎకరాలను పండ్లతోటల సాగుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఆత్మకూరు డివిజన్ పరిధిలో 1300 ఎకరాల్లో పండ్లతోటలను సాగుచేయాలని ఆదేశాలు ఉన్నాయన్నారు. ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేసేందుకు ఉపాధి సిబ్బంది కృషి చేయాలన్నారు.ఆత్మకూరు 300 ఎకరాలు, కొత్తపల్లి 200 ఎకరాలు, వెలుగోడు200 ఎకరాలు, పాములపాడు 150 ఎకరాల్లో పండ్లతోటలు సాగు చేసేలా చూడాలన్నారు. పండ్లతోటలు సాగు చేయాలనుకునే రైతులు 5ఎకరాల పొలం కలిగి ఉండాలని, 3 సంవత్సరాల పాటు ఒక్కో మొక్కకునెలకురూ. 18చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు. మామిడి, జామ, సపోట, చీని, నిమ్మ, ఆపిల్ తదితర 16 రకాల పండ్ల తోటలను సాగు చేసుకోవచ్చన్నారు. రైతులకు అవగాహన కల్పించి పండ్లతోటల పెంపకానికి పోత్రహించి ఎంపిక చేయాలని అన్నారు. ఉపాధి హామి పథకం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**అడ్డగోలుగా భవంతుల నిర్మాణం..**

# అవస్థల్లో మంత్రాలయం

**ఎమ్మిగనూరు మేజర్ న్యూస్ ప్రతినిధి, (మంత్రాలయం ) :** శ్రీ రాఘవేంద్ర స్వామి భక్తుల నిలయం మంత్రాలయం.. ఇక్కడకు కర్ణాటక తమిళనాడు మహారాష్ట్ర లతోపాటు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనానికి విచ్చేస్తుంటారు.. అంతే కాకా దేశ నలుమూలల నుండి రాజకీయవేత్తలు కూడా స్వామివారిని దర్శించుకుంటారు. ఇక్కడకు వచ్చే భక్తుల విడిది కోసం అడ్డగోలుగా భవంతుల నిర్మాణాలు చేపడుతున్నారు.. ఇలాంటి బవంతులు అన్ని అక్రమార్జనకు వేసుకున్నవి అని చెప్పవచ్చు.. ఇక్కడ ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతుంటే అక్కడ అధికారులు చోద్యం చూస్తున్నారు అన్న ఆరోపణలు ఉన్నాయి.. మంత్రాలయం మండల కేంద్రంగానూ..గత15 సంవత్సరాల నుండి నియోజకవర్గ కేంద్రంగానూ. కొనసాగుతుంది. అయితే మంత్రాలయం మున్సిపాలిటీ కాదు.. కేవలం ఒక మేజర్ పంచాయతీ.. ఇక్కడ శ్రీమఠం వారు ప్రత్యేక అనుమతులతో కూడిన జి ప్లస్ టు నిర్మాణాలు చేపడుతుంటారు.. శ్రీ మఠం వసతిభవంతులే జి ప్లస్ టు గా ఉంటే.. కొందరు వ్యాపార పరంగా నిర్మిస్తున్న వసతి భవంతులు మాత్రం మూడు నాలుగు అంతస్తులకు పెంచి కట్టడాలు కట్టేసుకున్నారు.. గ్రామపంచాయతీ ఉన్నతాధికారులు డిఎల్పిఓ, జిల్లా పంచాయతీ అధికారి, స్థాయికి మించిన అధికారులతో అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఇక్కడ భక్తులకు వసతి గృహాలు లభించాలంటే చాలా ఇబ్బందులు పడాల్సిందే.. ఇదే అదునుగా చూసుకుని.. మంత్రాలయం పరిసర ప్రాంతాలతో పాటు పట్టణంలో కూడా భవంతుల నిర్మాణం అడ్డుగోలుగా జరిగిపోతున్నాయి.. రాజకీయ అండదండలుఉన్నవారు కేవలం రెండు సెంట్లు స్థలం ఉన్నా కూడా వసతి గృహాలను నిర్మించుకుంటున్నారు. ఎందుకంటేభక్తులను నిలువుగా దోచుకునేందుకు వసతి గృహాలు చాలా అవసరం కాబట్టే అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.. ఇలా చిన్నచిన్న భవంతుల్లో నాలుగు ఐదు ఆరు రూములను ఏర్పాటు చేయడం వల్ల గ్రామ ప్రజలకు ముఖ్యంగా తాగునీటి సమస్య తీవ్రతరం అవుతూ వస్తుందని మదన పడుతున్నారు.. గ్రామ జనాభా ఏమో ఒక లెక్క, శ్రీ రాఘవేంద్ర స్వామి భక్తుల రాకపోకలు లెక్కలు పెరిగిపోతున్నాయి.. తుంగభద్రా నది చెంతనే ఊరు ఉన్న.. అక్రమ భవంతుల నిర్మాణం వల్ల ప్రధాన కాలనీలతోపాటు చుట్టుపక్కల గ్రామాలకు కూడా తాగునీరు అందించలేకపోతున్నారు మండలాధికారులు.. ఇక తాగునీటిది ఒకటే సమస్య అనుకుంటే.. అపరిశుభ్రతకు నిలయంగా మారింది మంత్రాలయం.. పర్యాటక కేంద్రంగా బాసిల్లుతున్న శ్రీ మఠం భక్తులతో పాటు గ్రామ ప్రజలకు వసతుల కల్పనలో వెనుకంజ వేసే పరిస్థితి.. గ్రామపంచాయతీలో నిధులు లేక అపరిశుభ్రతను తాండవ చేస్తుంది.. పెరిగిన భక్తుల రద్దీ కారణంగా మంత్రాలయం ప్రధాన రహదారి శ్రీ రాఘవేంద్ర స్వామి సన్నిధి చేరాలంటే ట్రాఫిక్ సమస్య మరింత జటిలంగా మారింది.. రాఘవేంద్ర స్వామి ఆర్చి నుండి పాత ఊరు గ్రామపంచాయతీ సమీపం వరకు వాహనాలు రద్దీతో ఉంటుంది.. తుల కొనుగోలు షాపులు కూడా రోడ్డుపైనే ఉండడం కారణంగా మంత్రాలయం వచ్చే భక్తులు వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.. ప్రధానంగా బస్టాండ్డగ్గర పరిస్థితి అలానే ఉంది.. ఇక్కడ కొందరు ప్రైవేటు వ్యక్తులు వసతి భగవంతులను అంతస్థులుగా నిర్మించిన కూడా వారి వసతి గృహాలకు వచ్చే భక్తుల వాహనాలు నిలుపుకునేందుకు సెల్యులర్ ఏర్పాటు చేసుకోకపోవడం రోడ్లపైనే వాహనాలు నిలబెట్టడం వల్ల ట్రాఫిక్ సమస్య కూడా తీరడం లేదు.. ఇంత జరుగుతున్నా మండల అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంవల్లనే మంత్రాలయంలో సమస్యలు మరింత పెరిగిపోయి గ్రామ ప్రజలను ఇబ్బంది పెట్టే పరిస్థితులు నెలకొంటున్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు...ఒక పక్కన నీటి సమస్య.. మరో పక్కన పారిశుధ్య సమస్య.. తోపాటు ట్రాఫిక్ సమస్య ఇవన్నీ కేవల అక్రమ భవంతుల కారణంగానే సంభవిస్తున్నాయి అని ప్రధాన ఆరోపణ.. ఇలాంటి ఆరోపణలు కేవలం అధికారులు, పాలకులు మోసుకొని ఆధాయం పొందే శ్రీ మఠం ఏమి చర్యలు తీసుకొంటోంది అని కూడా పెదవి విరుస్తున్నారు.. మంత్రాలయం కు వచ్చే భక్తులను నిలువుగా దోచుకునే విధానంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై జిల్లా అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూద్దాం..మంత్రాలయం కేంద్రంగా అక్రమంగా నిర్మిస్తున్న భవంతులపై, మండల విస్తరణ అధికారిని మే జర్న్యూస్ వివరణ కోరగా.. నిర్మాణాలు జరుగుతున్న మాట వాస్తవమేనని ఇప్పటి వరకు గ్రామంలో నుండి ఎవరి ఫిర్యాదులు రాలేదని చెప్పడం గమనాభం అయితే.. ఏదైనా విషయం ఉంటే గ్రామపంచాయతీ ప్రతినిధులను అడగాలని చెప్పడం విడ్డూరంగా ఉంది.

## క్రైమ్ స్పాట్

# రోడ్డు ప్రమాదంలో విద్యార్థికి తీవ్రగాయాలు


తీవ్రంగా గాయపడిన గణేష్‌నాయక్

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన తుగ్గలి జడ్పీ పాఠశాలలో జరుగుతున్న 10వతరగతి సప్లమెంటరీ తెలుగు పరీక్ష రాసేందుకు శుక్రవారం ఉదయం ద్విచక్ర వాహనంపై వస్తున్న గణేష్‌నాయక్ రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డా. రాతన గ్రామ సమీపంలోని గిరిజన గురుకుల పాఠశాలలో సూర్యతాండకు చెందిన గణేష్‌నాయక్ 10వతరగతి చదివి ఉత్తీర్ణత సాధించకపోవడంతో సప్లమెంటరీ పరీక్ష రాయడానికి తన మిత్రులు సూర్యతాండ చరణ్‌నాయక్, బాడతాండ చరణ్‌నాయక్‌లతో కలిసి ద్విచక్ర వాహనంపై తుగ్గలికి వస్తుంగా గుత్తి-పత్తికొండ రహదారిపై ఉన్న పంజాబ్ డాబా వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వారికి ముగ్గురికి గాయాలయ్యాయి. దీంతో వారిని చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# డ్రగ్ కంట్రోల్ ఏడీపై సస్పెన్షన్ వేటు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ఎన్నికల విధులకు హాజరుకాని అధికారులు, ఉద్యోగులపై జిల్లా కలెక్టర్ జి.సృజన కొరడా ఝుళిపిస్తున్నారు. ఇందులో భాగంగా ఔషధ నియంత్రణ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్(ఏడీ) రమాదేవిని సస్పెండ్ చేశారు. జిల్లా అధికారిణిగా ఉంటూ ఎన్నికల విధులకు హాజరు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ ఆమెను సస్పెండ్ చేయాలని ఆ శాఖ డీజీ రఘురామిరెడ్డికి సిఫారసు చేశారు. దీంతో ఆమెపైసస్పెన్షన్ వేటు పడింది.

# ఒక టిప్పర్, రెండు ట్రాక్టర్లు సీజ్


సీజ్ చేసిన టిప్పర్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక టిప్పర్, రెండు ట్రాక్టర్లను శుక్రవారం కర్నూలు ఎన్స్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సీజ్ చేశారు. కర్నూలు ఎన్స్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఎస్.రవికుమార్ పర్యవేక్షణలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 26 టన్నుల ఇసుకను సీజ్ చేసి రూ.45వేలు జరిమానా విధించారు. అదే విధంగా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న 5మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 601మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు గడ్డివాము దగ్ధం

**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని మిట్టకందల గ్రామంలో శుక్రవారంసాయంత్రం గ్రామానికి చెందిన చెలిమిళ్ళ రవికి చెందిన గట్టివాము పై పిడుగు పడడంతో గట్టివాము దగ్ధమైంది.ఈ సంఘటనలతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. పిడుగు పడినప్పుడు ఆ ప్రాంతంలో ఎవరు లేనందుకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. దీనిని గమనించిన అక్కడే ఉన్న స్థానికులు మంటలు ఆర్పె ప్రయత్నం చేశారు. అనంతరం స్థానికులు ఆత్మకూరు ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించారు. సుమారు లక్షకు వరకు ఆస్తి నష్టం సంభవిస్తుందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు రవి ప్రభుత్వాన్ని కోరారు.



# విధులకు హాజరుకాని సచివాలయ సిబ్బందికి నోటీసులు


రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ జవహర్ బాబు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న గ్రామ సచివాలయాలకు గైర్హాజరు అయిన సచివాలయ సిబ్బందికి నోటీసులు పంపినట్లు ఎంపీడీఓ జవహర్ బాబు తెలిపారు. శుక్రవారం మండలంలోని ఎర్రమఠం, ముసలిమడుగు, గుమ్మడాపురం, శివపురం, కొత్తపల్లి గ్రామ సచివాలయాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో ఆయా సచివాలయాల పరిధిలో 8మంది అధికారులు ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయినట్లు తెలిపారు. వారిలో కొత్తపల్లికి చిన్నస్వామి, దారా జ్యోతి, దుర్గా చరణ్, మల్లికార్జున, శివపురం సచివాలయంలో అజ్మత్, ఇబ్రహీం, తారా, గుమ్మడాపురంలో సరితా బాయిలకు నోటీసులు అందజేసినట్లు తెలిపారు. నోటీసులు అందుకున్నవారు మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని లేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి సచివాలయ సిబ్బంది విధులకు సక్రమంగా హాజరు కావాలన్నారు. లేనిచో చర్యలు తప్పవని వివరించారు.

సూర్య



# పది పరీక్షలకు 61మంది విద్యార్థులు హాజరు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:**

మండల కేంద్రల తుగ్గలిలోని నోవి, జడ్పీ పాఠశాలలో శుక్రవారం జరిగిన 10వతరగతి సప్లమెంటరీ పరీక్షలకు 61మంది విద్యార్థులు హాజరు కాగా 35మంది విద్యార్థులు హాజరు కాలేదని మండల విద్యాశాఖ అధికారి రామవెంకటేశ్వర్లుగౌడ్ తెలిపారు. తుగ్గలి జడ్పీ పాఠశాలలో 38మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 30మంది హాజరయ్యారు. నోవి పాఠశాలలో 58మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉంగా 31మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. మొత్తం 96మంది విద్యార్థులకు 61మంది హాజరైనట్లు తెలిపారు.

# ఆడపిల్లల చదువు సమాజానికి వెలుగు




మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ఆడపిల్లల చదువు సమాజానికి వెలుగు అని జిల్ల వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం నగరంలోని కర్నూలు వైద్యకళాశాల ఓల్ట్ లెక్చరర్ గాయరీలో కాంప్రేహెన్సివ్ అబార్షన్ కేర్, బేటీబచావో-బేటీ పడావో అంశాలపై ప్రైవేటు హాస్పిటల్స్ డాక్టర్స్, మేనేజర్స్‌కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా అబార్షన్లు నిర్వహించడం చట్టరీత్యా నేరమన్నారు. అబార్షన్లు నిర్వహించే ఆసుపత్రులపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆడ పిల్లల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఉమా, నూకరాజు, ప్రమీలాదేవి, ఇందిరా, హేమసుందరం, శ్రీనివాసులు సుమలత, చంద్రశేఖర్‌రెడ్డి, వేణుగోపాల్, పద్మావతి పాల్గొన్నారు.

# రౌండ్ల వారి ఓట్ల వివరాలు జాగ్రత్తగా నమోదు చేయండి

**- జాయింట్ కలెక్టర్**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సాధారణ ఎన్నికలు-2024 కౌంటింగ్‌కు సంబంధించి ఎన్నికల ఫలితాల రౌండ్ల వారి ఓట్ల వివరాలు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా నమోదు చేయాలని జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్ కౌంటింగ్ కంప్యూటర్ సహాయకులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సాధారణ ఎన్నికలు-2024 కౌంటింగ్‌కు సంబంధించి జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఆన్‌లైన్ ఎంట్రీ డాటాపై శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపుకు సంబంధించి రౌండ్ల వారి ఎన్నికల ఫలితాలు ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌లో తెలుసుకొనేందుకు వీలుగా జాగ్రత్తగా నమోదు చేయాలని శిక్షణ పొందుతున్న కౌంటింగ్ కంప్యూటర్ సహాయకులను ఆదేశించారు. డాటా ఎంట్రీ చేసే సమయంలో కంప్యూటర్ సహాయకులు ఓట్ల లెక్కింపు వివరాలను, అభ్యర్థులకు ఏ రౌండ్‌లో ఎన్ని ఓట్లు వచ్చాయనే వివరాలను కూడా చాలా జాగ్రత్తగా నమోదు చేయాలని శిక్షణ పొందుతున్న సిబ్బంది సూచించారు. జిల్లా రెవెన్యూ అధికారి పద్మజ, మున్సిపల్ ఇంజనీర్ మధుకుమార్, అన్ని నియోజకవర్గాల కౌంటింగ్ కంప్యూటర్ సహాయకులు పాల్గొన్నారు.

# భారీ మెజార్టీతో గెలువబోతున్నాం ..గిత్తా జయసూర్య

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్:**

జూన్ 4వతేదీన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని నందికొట్కూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా గిత్తా జయసూర్య మాండ్ర శివానంద రెడ్డి సహకారంతో భారీ మెజార్టీతో గెలువబోతున్నట్లు ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్య తెలిపారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గిత్తా జయసూర్య మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో టీడీపీ నాయకులు పార్టీ గెలుపుకోసం కష్టపడి గెలుపే ధ్యేయంగా పనిచేసినట్లు తెలిపారు. వారందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. వైకాపా నాయకులు కాకి లెక్కలు వేసుకుంటూ కాలక్షేపం చేస్తున్నట్లు తెలిపారు. జూన్ 4వతేదీన వైకాపాను ఓటర్లు అదో పాతాళానికి తొక్కనున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మానిఫెస్టోను ప్రతి గడపకు చేర్చామన్నారు. మాండ్ర శివానంద రెడ్డి సహకారంతో ప్రతీ గ్రామంలో ఓటింగ్ శాతం తెలుగుదేశంకు పెరిగిందన్నారు. బూత్ స్థాయినుంచి కార్యకర్తలు శాంతియుతంగా పార్టీకోసం పనిచేసినట్లు తెలిపారు. వారి సేవలను మరచిపోలే మన్నారు. కడప వాళ్లకు ప్రజలే బుద్ధి చెబుతారని స్థానికులకే నందికొట్కూరు ప్రజలు పట్టం కట్టి తెలుగుదేశం ఎమ్మెల్యేగా తాను గెలువబోతున్నట్లు తెలిపారు. మండలంలో ఉన్న అన్ని సమస్యలు తనకు తె లుసని ప్రతి ఒక్కటి పరిష్కరించి అభివృద్ధికి కృషి చేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మండల కన్వీనర్ నారపురెడ్డి, క్లస్టర్ ఇంచార్జి లింగస్వామి గౌడ్, జడ్ వెంకటేశ్వర రెడ్డి, శివారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, రఫి, శేఖర్, బుచ్చిరెడ్డి, రహీంఖాన్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జయసూర్య

# రాయలసీమ సమాజం జాగృతం కావాలి



బొజ్జా దశరథరామిరెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** విద్యుత్ నియంత్రణ కమిషన్ కార్యాలయ ప్రారంభోత్సవం గురువారం కర్నూలులో చేపట్టడానికి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి ఆహ్వానించారు. ఈసందర్భంగా నంద్యాల సమితి కార్యాలయంలో శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలన వికేంద్రీకరణలో భాగంగా కార్యాలయాన్ని కర్నూలులోనే ఏర్పాటు చేయాలని సమితి డిమాండ్ చేసిన విషయాన్ని దశరథరామిరెడ్డి గుర్తు చేశారు. ఇంత హడావుడిగా విద్యుత్ నియంత్రణ కార్యాలయ ప్రారంభోత్సవం చేపట్టడం ఎందుకు అని కోస్తాంధ్ర నాయకులు ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇంత హడావుడి ఎందుకు అనే ప్రశ్న లేవనెత్తడం విద్యుత్ నియంత్రణ కార్యాలయాన్ని కూడా విజయవాడకు తరలించాలన్న వారి దుర్బుద్ధికి నిదర్శనమన్నారు. పదేళ్ళ పాటు రాజధాని హైదరాబాద్‌లోనే కొనసాగించే అవకాశం ఉన్న రాజధాని విజయవాడ కేంద్రంగా తరలించినప్పుడు కోస్తాంధ్ర నాయకులు ఇంత హడావుడిగా తరలింపు ఎందుకు అని ప్రశ్నించలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. శ్రీభాగ్ ఒడంబడిక ప్రకారం రాజధాని లేదా హైకోర్టు కర్నూలులో ఏర్పాటు చేయాల్సి ఉంటే రాజధాని తరలించిన పాలకులు ఎలాంటి మౌలిక వసతులు లేకపోయినా హైకోర్టును విజయవాడలో తరలించిన సందర్భంలో ఈ కోస్తాంధ్ర నాయకుల గొంతులు ఎందుకు మూగబోయాయని ఆయన ప్రశ్నించారు. పాలన వికేంద్రీకరణలో భాగంగా నూతనంగా ఏర్పడే ప్రభుత్వం హైకోర్టును, కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం కర్నూలులో ఏర్పాటుకు విధానపరమైన నిర్ణయాలు అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కర్నూలును సీడ్‌హబ్‌గా అభివృద్ధి చేయడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ, విత్తన ధృవీకరణ సంస్థ ప్రధాన కార్యాలయాలను కర్నూలులో ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సార్వత్రిక ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలకు మద్దతు తెలిపిన రాయలసీమ సమాజం ఇక రాజకీయాలకు అతీతంగా రాయలసీమ అభివృద్ధికి చేపట్టాల్సిన అంశాలపై జాగృతం కావాలని ఆయన కోరారు. రాయలసీమ అభివృద్ధి అంశాలపై విశితమైన దృష్టిని సారించాలని ఆ దిశగా పాలకులపై ఒత్తిడి పెంచే కార్యక్రమాలు చేపట్టాలని రాయలసీమ ప్రజలకు బొజ్జా విజ్ఞప్తి చేశారు.

# 2024 ఖరీఫ్‌కు సంసిద్ధత

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్:**

నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు ఆధ్వర్యంలో 2024 ఖరీఫ్‌కు గాను వ్యవసాయ విస్తరణ అధికారులను మరియు గ్రామస్థాయిలోని గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యానవన సహాయకుల కార్యాచరణ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు మాట్లాడుతూ నంద్యాల మండ లానికి పచ్చి రొట్ట ఎరువులైన జీలుగలు 320 క్వింటాళ్లు, 4 క్వింటాళ్ల పిల్లి పిసర మంజూరు చేశారని వాటిని మండలంలోని అన్ని రైతుభరోసా కేంద్రాల యందు రైతులకు పంపిణీ చేయాలని తెలిపారు. అదే విధంగా 12 యూనిట్ల బీపీటీ 5204 రకం వరి ఫౌండేషన్ విత్తనాలను గ్రామీణ విత్తన ఉత్పత్తి పథకం క్రింద ఇవ్వడం జరిగిందని వాటిని కూడా మండలంలోని అన్ని రైతుభరోసా కేంద్రాలకు మంజూరు చేశామన్నారు. ఈ ఖరీఫ్ కాలానికి 7,468 హెక్టార్ల విస్తీర్ణంలో వరి,



మొక్కజొన్న, కంది, మినుము, పత్తి మరియు ఇతర పంటలు సాగు చేస్తారని అయితే ఈ పంటలకు సరిపడ ఎరువులు సిద్ధంగా ఉన్నాయని రైతులకు ఆర్‌బీకేల ద్వారా ఎరువులను అందించాలని తెలిపారు. అదే విధంగా ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన పంట నమోదు ప్రక్రియ చాలా జాగ్రత్తగా చేపట్టాలని సహాయకులను కోరారు.

# నవధాన్యాల సాగుతోనే భూసారం పదిలం

**- ప్రకృతి వ్యవసాయంతోనే భూతల్లి సురక్షితం**
**- ఆర్‌వైఎస్ఎస్ ఆధ్వర్యంలో రైతులకు నవధాన్య విత్తనాలు పంపిణీ**



నవధాన్య విత్తనాలను రైతులకు పంపిణీ చేస్తున్న ఆర్‌వైఎస్ఎస్ అధికారులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** అధునాతన వ్యవసాయంలో మితిమీరిన రసాయనాలు వాడడం వల్ల భూసారం తగ్గి దిగుబడులు తగ్గుతున్నాయని ప్రకృతి వ్యవసాయం, నవధన్యాల సాగుతో భూసారాన్ని పెంచుకొని తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చని ఎడిఎ ఆంజనేయ, ఏఓ విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్‌వైఎస్ఎస్ డిపిఎం నరేంద్ర రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొట్టాల చెరువు గ్రామంలో ఐటిడిఎ ఎస్సార్‌పి నరేంద్ర గౌడు ఆధ్వర్యంలో రైతులకు నవధాన్యాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ, ఆర్‌వైఎస్ఎస్ అధికారులు పాల్గొని త250 మంది రైతులకు 30 రకాల నవధన్యాల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో నవధాన్యాల సాగు, 30 రకాల విత్తనాల గురించి రైతులకు వివరించామన్నారు. సాంకేతికత పెరిగే కొద్ది వ్యవసాయంలో అనేక మార్పులు రావడం జరిగిందని,



ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పూర్వంలో పశువుల పేడ, సేంద్రియ ఎరువులు వాడి సహజంగా పంటలు సాగు చేసేవారన్నారు. అధిక దిగుబడులు వస్తాయని మితిమీరి రసాయానాలను వాడడం వల్ల పెట్టుబడి పెరగడంతో పాటు భూసారం తగ్గి దిగుబడులు తగ్గుతుండడంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. రసాయనాలతో పండించిన ధాన్యాలను తినడం వల్ల వివిధ రకాల రోగాలకు దారి తీసిందని అన్నారు. ప్రకృతి వ్యవసాయంతో భూసారాన్ని కాపాడుతూ రైతులకు దిగుబడులు పెంచేందుకు ఆర్‌వైఎస్ఎస్ సంస్థ ముందుకు రావడం హర్షనీయమని అన్నారు. రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించడంతో పాటు సాగు ప్రోత్సాహాన్ని అందిస్తు రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు నడిపిస్తున్న ఆర్‌వైఎస్ఎస్ సేవలు అభినందనీయమని అన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు పండిస్తు భూ మనుగడతో పాటు మనుషుల మనుగడను కాపాడాల్సిన బాధ్యత ప్రతి రైతుపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎటిసి నరేంద్ర ప్రసాద్, సిసి శివనాయక్, ఎన్ఎఫ్ఎ నాగరాజు, మోడల్ మేకర్ సయ్యద్ బాష, ఆర్‌వైఎస్ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలో జరిగిన అల్లర్లలో నిందితులు అరెస్టు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః**

కొలిమిగుండ్ల మండలంలోని పెట్నికోట గ్రామంలో ఎన్నికలరోజున జరిగిన ఘర్షణలో రెండవ వర్గానికి చెందిన 15 మందిని ఆళ్లగడ్డ డి.ఎస్.పి షర్ఫుద్దీన్ అరెస్ట్ చేసినట్లు కొలిమిగుండ్ల సి.ఐ తెలిపారు. ముద్దాయిలను కోవెలకుంట్ల మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా మెజిస్ట్రేట్ వారు 14 రోజులు రిమాండ్ విధించారు. ముద్దాయిలను కర్నూలు సబ్ జైలుకు తరలించడం జరిగిందని కొలిమిగుండ్ల సి.ఐ గోపీనాథ్ రెడ్డి తెలిపారు. ఎన్నికల రోజు జరిగిన గొడవలో నమోదు అయిన కేసులలో ఉన్న 62మంది ముద్దాయిలకుగాను ఇప్పటివరకు 36మందిని అరెస్టు చేసినట్లు కొలిమిగుండ్ల సి.ఐ గోపీనాథ్ రెడ్డి తెలిపారు.

# తుంబలబీడు గ్రామంలో ప్రధాన దారిపై నిలిచిన మరుగునీరు

**నిధులు లేక గరుసు వేయలేని స్థితిలో గ్రామ సర్పంచులు..**



తుంబలబీడు గ్రామంలో నడిరోడ్డు పైన ఆగిన మరుగు నీరు..

**ఆలూరు,మేజర్ న్యూస్ :** ఆలూరు మండలంలోని తుంబల బీడు గ్రామంలో ప్రధాన రహదారి, ఎస్సీ కాలనీలో రోడ్డుపై మరుగునీరు నిలిచిపోవడంతో గ్రామస్థులు ఇబ్బందులు కు గురవుతున్నారు. గ్రామంలో ఎస్సీ కాలనీకి వెళ్లాలంటే మరుగు నీరుపై నడచి వెళ్లాల్సిన పరిస్థితి ఉందని గుంతలను పూడ్చడానికి నిధులు లేకపోవడంతో సర్పంచులు చూస్తూ ఉండిపోతున్నారు.కాలనీ వాసులు మురికినీటిని తొలగించాలని పలుమార్లు పంచాయతీ కార్యదర్శి కి,ఎంపిడిఓ కు మొర పెట్టుకున్నా ఇంతవరకు రెండు ట్రిప్పుల గరుసు వేయడం లేదని వాపోయారు. గ్రామాలకు ఆదర్శంగా ఉండే ఎస్సీకాలనీల పరిస్థితి ఇలా ఉంటే మిగతా వార్డులు ఎలా ఉంటాయో అని అంటున్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పడడంతో ఆయా ఎస్సీ కాలనీలలో డ్రైనేజీ సౌకర్యం కల్పించుటలో నిర్లక్ష్యం చూపుతున్నారని అన్నారు.గ్రామంలో దాదాపు 1200 పైగా ఓటర్లు ఉండగా బిసి,ఎస్సీలు అధికంగా ఉన్నారని అలాగే హులేబీడు గ్రామం నుండి 1.5 కిలోమీటర్ దూరం ఉన్న గ్రామానికి ప్రత్యేక పంచాయతీ అయినప్పటి నుండి ఇప్పటి వరకు తారు రోడ్డు నిర్మాణం చేయలేదని ఆదోని,ఆస్పరి ప్రధాన రహదారులకు ఒకటి నుండి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న తుంబల బీడు కు ఇరు వైపులా తారు రోడ్డు నిర్మాణం చేపట్టి గ్రామ ప్రజలకు,వాహనదారులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు సౌకర్యం,గ్రామంలో డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని సర్పంచ్ రామాంజనేయులు తో పాటు గ్రామస్థులు ఉచ్చీరప్ప, నాగరాజు,ప్రహల్లద,వెంకటేష్ లు కోరారు.

# బదిలీపై వెళ్లిన బ్రాంచ్ మేనేజర్‌కు ఘనంగా వీడ్కోలు..

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** పట్టణంలోని జీవిత బీమా సంస్థ కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్‌గా పని చేస్తున్న ఎస్.శ్రీనివాసులు బనగానపల్లె బ్రాంచ్ కి బదిలీ అయి వెళ్తున్న సందర్భంగా లియాఫి ఏజెంట్స్ అసోసియేషన్ నాయకులు ఆయనను ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ నూకా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రాంచ్ ఏజెంట్లు ఆయనను శాలువాలు కప్పి పూలమాలతో సత్కరించారు. చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ నాగభూషణం శెట్టి మాట్లాడుతూ గత 3 సంవత్సరాల కాలంగా ఆళ్లగడ్డ మేనేజర్ గా పని చేస్తున్న శ్రీనివాసులు బ్రాంచ్ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. నంద్యాల బ్రాంచ్ మేనేజర్ పులి నాయక్ మాట్లాడుతూ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు, తాము ఎన్నో సంవత్సరాలుగా కలిసి పని చేయడం జరిగిందని.. ఇద్దరము మంచి మిత్రులమన్నారు. ఉద్యోగ జీవితంలో బదిలీ పదవి విరమణ తప్పనిసరి అంశమని తెలిపారు. సన్మాన గ్రహీత సాకే శ్రీనివాసులు మాట్లాడుతూ ఆళ్లగడ్డ బ్రాంచ్‌లో పనిచేసిన కాలంలో ఏజెంట్లు, అభివృద్ధి అధికారులు,సిబ్బంది తనకు అందించిన సేవలు మరచిపోలేనిదని అన్నారు. అందరి కృషి వల్ల బ్రాంచి మంచి అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా ఏజెంట్లు మంచి వ్యాపారం చేసి కడప డివిజన్లో ప్రథమ స్థానంలో నిలవాలని మేనేజర్ శ్రీనివాసులు ఆకాంక్షించారు. ఆళ్లగడ్డ మేనేజర్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టనున్న బివిఎస్ఎల్ శ్రీనివాసులు ను కూడా ఏజెంట్లు సత్కరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఏబిఎం లు నాగార్జున, సంతోష్ కుమార్, బ్రాంచ్ ఏవో సుబ్బారెడ్డి, ఏయేఓ సురేంద్రనాథ్, నంద్యాల బ్రాంచ్ భీమా ఉద్యోగుల సంఘం నాయకుడు రమేష్ బాబు , డెవలప్మెంట్ అధికారులు, క్లియా లు నాగభూషణం శెట్టి, ఖాసీంవలి, రామకృష్ణ, సత్యనారాయణ శ్రీనివాసులు ఏజెంట్లు పాల్గొన్నారు.



బ్రాంచ్ మేనేజర్ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

# ఆదివారం కళారాధన వేసవి శిక్షణ శిబిరం ముగింపు ఉత్సవం



చిత్రలేఖనంలో శిక్షణ పొందుతున్న బాలబాలికలు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** కళారాధన సాంస్కృతిక సంస్థ నిర్వహణలో నంద్యాల లయన్స్ క్లబ్, నంద్యాల ఐఎంఏ సంయుక్త సహకారంతో గత నెల రోజులుగా స్థానిక కే ఎన్ ఎం పురపాలక పాఠశాల ఆవరణలో, ఉత్సాహపూరిత వాతావరణం లో జరుగుతున్న 23వ ఉచిత లలిత కళల వేసవి శిక్షణ శిబిరం ముగింపు ఉత్సవం ఆదివారం సాయంత్రం మున్సిపల్ టౌన్ హాల్లో నిర్వహిస్తున్నారు.25 మంది కోచ్ లతో 400 మంది బాల బాలికలు, యువతీ యువకులు ఈ శిబిరంలో చిత్రలేఖనం, హస్తకళలు, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, వ్యర్థాలతో అర్థవంతమైన వస్తువుల తయారీ, శాస్త్రీయ, ఆధునిక నృత్యం, శాస్త్రీయ, లలిత సంగీతం, వాద్య సంగీతం, చదరంగం, కరాటే, టైక్వాండో, మేకప్ , తెలుగు పద్యాలు, సంస్కృత శ్లోకాలు వంటి అంశాలలో శిక్షణ పొందారు.శిక్షణ పొందిన బాలబాలికలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తారు. కళాభిమానులందరూ పాల్గొనాలని కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదరావు, డాక్టర్ రవి కృష్ణ ,క్యాంపు కోఆర్డినేటర్ రంగనాథ్ ఆహ్వానిస్తున్నారు.

# స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ తప్పనిసరి



**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** ప్రైవేటు పాఠశాలలు, కళాశాల బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని నంద్యాల జిల్లా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవిశంకర్ నాయక్ తెలిపారు.శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఇటీవల ప్రమాదానికి కారణమైన వాహనాలను పరిశీలించారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం వారికి సంబంధించిన బస్సుల ఫిట్‌నెస్ పరీక్షలు పాఠశాలల పునః ప్రారంభం అయ్యే లోపల చేయించుకోవాలన్నారు.బస్సులకు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన సీనియర్ డ్రైవర్‌ను పెట్టుకోవాలన్నారు. బస్సులు కండీషన్, టైర్లు, హెడ్ లైట్లు బాగుండాలని ఎమర్జెన్సీ ఎగ్జిట్, పిల్లలు దిగడానికి వీలుగా బస్సు ఫుట్‌బోర్డు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఫస్ట్ ఎయిడ్ బాక్సు, అగ్నిమాపక రక్షణ పరికరాలు లేకపోతే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇవ్వమన్నారు.కార్యక్రమం లో ఎస్ఐ రమణయ్య,సిబ్బంది పాల్గొన్నారు.




ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ను పరిశీలిస్తున్న ఎంవీఐ

# అన్నదానానికి బియ్యం విరాళం



రైతులతో మాట్లాడుతున్న ఆలయ అధికారులు

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది పుణ్యక్షేత్రంలో ప్రతినిత్యం భక్తులకు నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి పలువురు బియ్యం విరాళంగా అందజేశారు. నంద్యాల మండలం కొత్తపల్లి మండలానికి చెందిన రైతు లు పెసలకోటి లింగారెడ్డి 10 బస్తాలు, తాడి ఈశ్వర్ రెడ్డి 10బస్తాలు, బాల వెంకటరెడ్డి 10 బస్తాలు, రామకృష్ణారెడ్డి 5బస్తాలు బియ్యం అందజేసినట్లు ఏఈఓ మధు, వెంకటేశ్వర్లు తెలిపారు. అలాగే మరికొందరు రైతులు 120 బస్తాలు ఇచ్చుటకు అం గీకారం తెలిపారని వారు తెలిపారు.

# ఉచిత యోగ శిక్షణ తరగతులు ప్రారంభం



శిక్షణలో యోగా భ్యాసకులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని మున్సిపల్ పార్క్‌లో ఆయూష్ యోగ కేంద్రంలో మే నెల 27వ తేదీ నుంచి ఉచిత యోగ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఖండే ఆనంద్ గురూజీ తెలిపారు. రెండు బ్యాచ్‌లుగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఉదయం 5.20నిమిషాల నుంచి 6.30నిమిషాల వరకు మొదటి బ్యాచ్, 6.30నిమిషాల నుంచి 7.45 నిమిషాల వరకు రెండో బ్యాచ్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నా రు. ఈశిక్షణ కాలంలో ఆసనములు, ప్రాణాయామం, ఎక్సర్‌సైజులు, క్రియలు, ధ్యానం నేర్పబడునని తెలుపుతూ నడుము నొప్పి, ఊబకాయం, బీపీ, షుగర్, థైరాయిడ్, పీసీఓడి, గ్యాస్ ట్రబుల్, తదితర సమస్యలతో బాధపడుతున్న వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని వైద్య పరీక్ష లు చేయించి క్రియలు, ప్రాణాయామం నేర్పడుతుందన్నారు. శిక్షణ అనంతరం మరలా వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, కింద కూర్చోలేని వారికి బల్లలు ఏర్పాటు చేయడ మైందన్నారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా యోగా అనంతరం ప్రతిరోజూ ఉదయం కూరగా యల రసం, 20 రకాలతో కూడిన పండ్లు, కూరగాయలు, మొలకెత్తిన గింజలు, డ్రై ఫ్రూట్స్‌తో అమృత ఆహారం, సాయంత్రం 7.30కి 10రకాల సీజనల్ ఫ్రూట్స్ ఇవ్వబడుతుందన్నారు.

# నేత్రాలు దానం

**బేతంచెర్ల ,మేజర్ న్యూస్ :** బేతంచెర్ల మండల పరిధిలోని ముద్దవరం గ్రామనికి చెందిన ఎస్. దానయ్య (72) శుక్రవారం అనారోగ్యంతోమృతి చెందాడు. రైతు సంఘం మండల కార్యదర్శి రామ మోహన్ అవగాహన మేరకు కళ్ళు మట్టిలో కలిసిపోకూడదని ,మరణించి ఇద్దరికి చూపు కల్పించాలని కోరగా నేత్రాలు దానం చేశారు. భార్య లక్ష్మీదేవి కుమారుడు తిరుమలేశు వెంకటేష్ రామయ్యములు (ఇంటర్నేషనల్ ఐస్ బ్యాంక్) ఎల్వి ప్రసాద్ఐ ఇనిస్ట్యూట్ డాక్టర్‌కెగంగాధర్‌కు అందచేశారు.



# ఖరీఫ్ సాగుకు సమాయత్తంపై శిక్షణ కార్యక్రమం

**బేతంచెర్ల ,మేజర్ న్యూస్ :** ఖరీఫ్ సాగుకు సంబంధించిన పంటలపై రైతులకు వ్యవసాయ సిబ్బంది ఆయా గ్రామాలలో అందుబాటులో ఉండి ఏ పంట వేస్తే అధిక దిగుబడి అధిక లాభాలు వస్తాయో రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇవ్వాలని డోన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అశోక్ వర్ధన్ రెడ్డి కోరారు. శుక్రవారం వ్యవసాయ అధికారి జి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో అగ్రికల్చర్ ,హార్టికల్చర్, సెరికల్చర్ అసిస్టెంట్ లకు, ఎంపిఈఓ,ఏఈఓ లకు 2024 ఖరీఫ్ సాగుకు సమాయత్తం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉన్న వేరు శెనగ, కంది, కొర్రలు, మినుములు, పెసలు విత్తనాలను మరియు ఎరువులు రైతులకు తెలియజేయాలని సూచించారు.ఏఈఓలు మధు, మహమ్మద్ మరియు బెన్ని రాజు పాల్గొన్నారు.



# విద్య, ఉద్యోగ సమాచారం



**తెలంగాణ దోస్త్ (DOST) నోటిఫికేషన్**

రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీస్ తెలంగాణ (DOST-2024) నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీని ద్వారా ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, మహాత్మా గాంధీ, పాలమూరు, శాతవాహన, మహిళా యూనివర్సిటీ, జేఎన్‌టీయూ, పాలిటెక్నిక్‌లో డీ-ఫార్మా కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఈ నోటిఫికేషన్ కింద తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వెయ్యికిపైగా డిగ్రీ కాలేజీలలో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ వివిధ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. ఈ ఏడాది దాదాపు నాలుగున్నర లక్షల సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు రూ.200 చెల్లించాల్సి ఉంటుంది.

**మే 6 నుంచి రిజిస్ట్రేషన్లు**

మొత్తం మూడు విడుతల్లో అడ్మిషన్ ప్రక్రియను నిర్వహిస్తారు. మొదటి ఫేస్ రిజిస్ట్రేషన్లు మే 6న ప్రారంభమవుతాయి. ఈ నెల 25 వరకు విద్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులు మే 15 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవచ్చు. జూన్ 3న సీట్లను కేటాయిస్తారు. జూన్ 4 నుంచి 10వ తేదీ వరకు విద్యర్థులు సంబంధిత కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది.

సెకండ్ ఫేస్ రిజిస్ట్రేషన్ జూన్ 4న ప్రారంభమవుతుంది. 13వ తేదీవరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. జూన్ 4 నుంచి 14 వరకు వెబ్ ఆప్షన్స్ చేసుకోవచ్చు. ఇక జూన్ 18న సీట్లను కేటాయిస్తారు. సీట్లు పొందిన విద్యార్థులు సంబంధిత కాలేజీల్లో జూన్ 19 నుంచి 24వ తేదీలోపు సెల్ఫ్ రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది.

మూడో విడుత రిజిస్ట్రేషన్ జూన్ 19న ప్రారంభమవుతుంది. జూన్ 25 వరకు అభ్యర్థులు తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవచ్చు. అదే నెల 19 నుంచి 26 వరకు వెబ్ ఆప్షన్స్ ఇవ్వవచ్చు. జూన్ 29న సీట్లను కేటాయిస్తారు. అదే రోజు నుంచి జూలై 3 వరకు విద్యార్థులు సెల్ఫ్ రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. కాగా, మూడో విడుత రిజిస్ట్రేషన్లకు విద్యార్థులు రూ.400 చెల్లించాల్సి ఉంటుంది.

జూలై 7 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి.

**ఏపీ ఈఏపీసెట్ హాల్‌టికెట్లు విడుదల..**

ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2024 (ఈఏపీసెట్) అడ్మిట్ కార్డులు మే 7వ తేదీన విడుదలకానున్నాయి. ఈ ఏడాది ఈఏపీసెట్ 2024 పరీక్షను జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ కాకినాడ (జేఎన్‌టీయూకే) నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఈఏపీసెట్ దరఖాస్తులు భారీగా పెరిగాయి. ఇప్పటి వరకూ దాదాపు 3,54,235 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. మే 12 వరకు దరఖాస్తుకు అవకాశం ఉండటంతో దరఖాస్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

రూ.5000 ఆలస్య రుసుంతో మే 10వ తేదీ వరకు, రూ.10 వేల ఆలస్య రుసుంతో మే 12 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు మే 16, 17 తేదీల్లో జరుగుతాయి. ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశ పరీక్షలు మే 18 నుంచి 23వ తేదీ వరకు జరుగనున్నాయి.

ఈ నోటిఫికేషన్ ద్వారా 2024-25 విద్యా సంవత్సరానికి గానూ ఆంధ్రప్రదేశ్‌లోని యూనివర్సిటీలు, ప్రైవేట్ అన్‌ఎయిడెడ్, అఫిలియేటెడ్ ప్రొఫెషనల్ కాలేజీల్లో. బీఈ, బీటెక్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

**తెలంగాణ టెట్ పరీక్షల తేదీలు....**

తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ 2024) పరీక్షల షెడ్యూల్ విద్యాశాఖ విడుదల చేసింది. టెట్ పరీక్షలు మే 20 నుంచి జూన్ 2వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో జరగనున్నాయి. వరంగల్, నల్గొండ, ఖమ్మం



TS SET - 2024 నోటిఫికేషన్ విడుదల..

జిల్లాల్లో మే 27వ తేదీన పట్టభద్ర ఎన్నికలు జరగనుండటంతో ఈ తేదీన ఎలాంటి పరీక్ష లేకుండా విద్యాశాఖ షెడ్యూల్‌ను రూపొందించింది.

**తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీఎస్ సెట్)-2024**

తెలంగాణరాష్ట్రంలోని యూనివర్సిటీలు, కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్, లెక్చరర్ పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సెట్) నోటిఫికేషన్ విడుదల చేసింది . మే 14 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం అవుతాయి. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు. దాదాపు 29 సబ్జెక్టుల్లో ఈ పరీక్ష నిర్వహిస్తారు.

కనీసం 55 శాతం మార్కులతో సంబంధి సబ్జెక్టులో ఎంఏ, ఎంస్సీ, ఎంకాం, ఎంబీఏ, ఎంఎల్ఐఎస్సీ, ఎంఈడీ, ఎంపీఈడీ, ఎంసీజే, ఎల్ఎల్ఎం, ఎంసీఏ, ఎంటెక్ (సీఎస్ఈ, ఐటీ).. వంటి ఏదైనా మాస్టర్స్ డిగ్రీలో ఉత్తీర్ణులైన వారు ఈ పరీక్ష రాసేందుకు అర్హులు.

స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ రాసేందుకు గరిష్ఠ వయోపరిమితి అంటూ ఏమీ ఉండదు. ఏ వయసు వారైనా ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

**ముఖ్యమైన తేదీలు ..**

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభ తేదీ: మే 14, 2024.

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: జులై 2, 2024.

ఆలస్య రుసుంతో దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ: జులై 26, 2024.

హాల్ టికెట్లు డౌన్‌లోడ్ ఎప్పటి నుంచంటే: ఆగస్టు 20, 2024 నుంచి

తెలంగాణ సెట్ 2024 పరీక్ష తేదీలు: ఆగస్టు 28, 29, 30, 31 తేదీల్లో జరుగుతుంది

**పరీక్ష విధానం..**

తెలంగాణ సెట్ 2024 పరీక్ష పూర్తిగా ఆబ్జెక్టివ్ టైప్‌లో ఉంటుంది. మొత్తం రెండు పేపర్లకు పరీక్ష ఉంటుంది. పేపర్ 1లో 50 ప్రశ్నలకు 100 మార్కులు కేటాయిస్తారు. పేపర్ 2లో 100 ప్రశ్నలకు గానూ 200 మార్కులు కేటాయిస్తారు. ఆన్‌లైన్ విధానంలో జరిగే ఈ పరీక్షను మొత్తం 3 గంటల్లో నిర్వహిస్తారు.

**తెలంగాణ 'పది' అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల టైం టేబుల్**

తెలంగాణ పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం పాఠశాల విద్యాశాఖ పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూలును మే 2న విడుదల చేసింది. ఆలస్య రుసుం లేకుండా మే 16వ తేదీ వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చు.

పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13 వరకు జరుగుతాయి. ఒకటి లేదా రెండు లేదా మూడు సబ్జెక్టులకు పరీక్ష రాయాలనుకునే విద్యార్థులు రూ.110 చెల్లించాలి, మూడు అంత కంటే ఎక్కువ సబ్జెక్టులకు రూ.125 ఫీజు చెల్లించాలి.

తెలంగాణ పదో తరగతి 2024 అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ **పరీక్షల టైం టేబుల్ ..**

జూన్ 3వ తేదీ - తెలుగు, ఫస్ట్ ల్యాంగ్వేజ్‌లో కాంపోజిట్ కోర్సు-1, కాంపోజిట్ కోర్సు-2 పరీక్షలు

జూన్ 5వ తేదీ - సెకండ్ ల్యాంగ్వేజ్

జూన్ 6వ తేదీ -ఇంగ్లిష్

జూన్ 7వ తేదీ - గణితం,

జూన్ 8వ తేదీ - భౌతికశాస్త్రం,

జూన్ 10వ తేదీ - జీవశాస్త్రం,

జూన్ 11వ తేదీ - సాంఘికశాస్త్రం,

జూన్ 12వ తేదీన ఓఎస్ఎస్‌సీ ప్రధాన భాష (సంస్కృతం, అరబిక్) పేపర్-1

జూన్ 13వ తేదీన ఓఎస్ఎస్‌సీ ప్రధాన భాష (సంస్కృతం, అరబిక్) పేపర్-2 పరీక్షలు

అన్ని పరీక్షలు ఆయా తేదీల్లో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. సైన్స్ పరీక్షలు మాత్రం ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు జరుగుతాయి. ఫస్ట్ ల్యాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సుల పరీక్షలు ఉదయం 9.30 నుంచి 12.50 గంటల వరకు జరుగుతాయి.

**10వతరగతి షార్ట్ మెమోలు**

ఆంధ్రప్రదేశ్‌లో 10వతరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ 22వ తేదీన విడుదల చేసిన సంగతి తెలిసిందే. తాజాగా విద్యార్థుల మార్కులకు సంబంధించిన షార్ట్ మెమోలు (విద్యార్థుల ఫొటోతో కూడిన మార్కుల మెమోలను) ఎస్ఎస్‌సీ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. విద్యార్థులు సంబంధిత పాఠశాలల ద్వారా మెమోలు పొందవచ్చు. ఇంటర్ ప్రవేశాల సమయంలో ఈ షార్ట్ మెమోలను ఉపయోగించుకోవచ్చు

**పాలిసెట్ తుది కీ...**

ఏప్రిల్ 30వ తేదీన పాలిసెట్ ప్రాథమిక కీ విడుదల చేసి దీనిపై అభ్యంతరాలను కూడా స్వీకరించారు. అనంతరం ఫైనల్ కీని అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచారు. ఏపీ పాలిసెట్ పరీక్ష ఏప్రిల్ 27వ తేదీన జరిగింది. ఈ పరీక్ష ఫలితాలను మే 10వ తేదీలోపు ప్రకటించేందుకు సాంకేతిక విద్యా శాఖ కసరత్తు చేస్తుంది. ఈ ఏడాది ఏపీ పాలిసెట్ -2024 పరీక్షకు మొత్తం 1,59,989 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఏప్రిల్ 27వ తేదీన జరిగిన పరీక్షలకు 1,41,978 (88.74 శాతం) మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.

**మే 24న తెలంగాణ పాలిసెట్ పరీక్ష**

తెలంగాణ పాలిసెట్ ప్రవేశ పరీక్ష మే 24వ తేదీన జరగనుంది. ఏప్రిల్ 28వ తేదీతో దరఖాస్తుల గడువు ముగిసింది. అయితే.. రూ.300 ఆలస్య రుసుంతో మే 20 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది. ఆసక్తిగల విద్యార్థులు https://polycet.sbtet.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా అప్లయ్ చేసుకోవచ్చు

**ఏపీ ఐసెట్ హాల్‌టికెట్లు విడుదల..**

ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2024 హాల్‌టికెట్లను రాష్ట్ర ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు రిజిస్ట్రేషన్ నంబర్, క్వాలిఫయింగ్ ఎగ్జామ్ హాల్‌టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాలతో హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. I CET 2024 పరీక్షను అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నిర్వహించనుంది. ఐసెట్ 2024 ద్వారా 2024-25 విద్యా సంవత్సరానికి ఏపీ రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలు, అనుబంధ కళాశాలల్లో ఫుల్ టైం ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. అభ్యర్థులకు మే 6, 7వ తేదీల్లో ఐసెట్ ప్రవేశ పరీక్ష రెండు షిఫ్టుల్లో నిర్వహిస్తారు. పరీక్ష అనంతరం మే 8వ తేదీన ప్రిలిమినరీ కీ.. జూన్ 20వ తేదీన ఫలితాలు విడుదల చేయనున్నారు. శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఏపీ ఐసెట్ 2024 పరీక్షను ఆన్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తుంది.

## యూపీఎస్సీ 2025 పరీక్షల షెడ్యూల్

**UNION PUBLIC SERVICE COMMISSION**
**PROGRAMME OF EXAMINATIONS/RECRUITMENT TESTS (RTs) -2025**

| Sl. No. | Name of Examination | Date of Notification | Last Date for receipt of Applications | Date of commencement of Exam | Duration of Exam |
|---|---|---|---|---|---|
| 1. | **Reserved for UPSC RT/ Examination** | | | **11.01.2025 (Saturday)** | **2 DAYS** |
| 2. | Combined Geo-Scientist (Preliminary) Examination, 2025 | 04.09.2024 | 24.09.2024 | 09.02.2025 (Sunday) | 1 DAY |
| 3. | Engineering Services (Preliminary) Examination, 2025 | 18.09.2024 | 08.10.2024 | 09.02.2025 (Sunday) | 1 DAY |
| 4. | CBI (DSP) LDCE | 27.11.2024 | 17.12.2024 | 08.03.2025 (Saturday) | 2 DAYS |
| 5. | CISF AC(EXE) LDCE-2025 | 04.12.2024 | 24.12.2024 | 09.03.2025 (Sunday) | 1 DAY |
| 6. | N.D.A. & N.A. Examination (I), 2025 | 11.12.2024 | 31.12.2024 | 13.04.2025 (Sunday) | 1 DAY |
| 7. | C.D.S. Examination (I), 2025 | | | | |
| 8. | Civil Services (Preliminary) Examination, 2025 | 22.01.2025 | 11.02.2025 | 25.05.2025 (Sunday) | 1 DAY |
| 9. | Indian Forest Service (Preliminary) Examination, 2025 through CS(P) Examination 2025 | | | | |
| 10. | **Reserved for UPSC RT/ Examination** | | | **14.06.2025 (Saturday)** | **2 DAYS** |
| 11. | I.E.S./I.S.S. Examination, 2025 | 12.02.2025 | 04.03.2025 | 20.06.2025 (Friday) | 3 DAYS |
| 12. | Combined Geo-Scientist (Main) Examination, 2025 | | | 21.06.2025 (Saturday) | 2 DAYS |
| 13. | Engineering Services (Main) Examination, 2025 | | | 22.06.2025 (Sunday) | 1 DAY |
| 14. | **Reserved for UPSC RT/ Examination** | | | **05.07.2025 (Saturday)** | **2 DAYS** |
| 15. | Combined Medical Services Examination, 2025 | 19.02.2025 | 11.03.2025 | 20.07.2025 (Sunday) | 1 DAY |
| 16. | Central Armed Police Forces (ACs) Examination, 2025 | 05.03.2025 | 25.03.2025 | 03.08.2025 (Sunday) | 1 DAY |
| 17. | **Reserved for UPSC RT/ Examination** | | | **09.08.2025 (Saturday)** | **2 DAYS** |
| 18. | Civil Services (Main) Examination, 2025 | | | 22.08.2025 (Friday) | 5 DAYS |
| 19. | N.D.A. & N.A. Examination (II), 2025 | 28.05.2025 | 17.06.2025 | 14.09.2025 (Sunday) | 1 DAY |
| 20. | C.D.S. Examination (II), 2025 | | | | |
| 21. | **Reserved for UPSC RT/ Examination** | | | **04.10.2025 (Saturday)** | **2 DAYS** |
| 22. | **Reserved for UPSC RT/ Examination** | | | **01.11.2025 (Saturday)** | **2 DAYS** |
| 23. | Indian Forest Service (Main) Examination, 2025 | | | 16.11.2025 (Sunday) | 7 DAYS |
| 24. | S.O./Steno (GD-B/GD-I) LDCE | 17.09.2025 | 07.10.2025 | 13.12.2025 (Saturday) | 2 DAYS |
| 25. | **Reserved for UPSC RT/ Examination** | | | **20.12.2025 (Saturday)** | **2 DAYS** |

**Note: The dates of notification, commencement and duration of Examinations/ RTs are liable to alteration, if the circumstances so warrant.**

పోటీ పరీక్షల ప్రత్యేకం

APPSC, TSPSC Group-1, 2 DSC Police Exams

# కరెంట్ అఫైర్స్

**1.** ఇటీవల" క్రిటికల్ మినరల్స్ సమ్మిట్ **2024** " ఎక్కడ జరిగింది?
1. హైదరాబాద్ 2. చెన్నై
3. న్యూఢిల్లీ 4. మధ్యప్రదేశ్

**2.** ఇటీవల" గోల్డ్మాన్ ఎన్విరాన్మెంటల్ ప్రైజ్ **2024** కి ఎంపికైన వారు ఎవరు ?
1. రాజేంద్రసింగ్ 2. తులసిగౌడ
3. అలోక్శుక్ల 4. రమేష్అగర్వాల్

**3.** భారతీయ హిమాలయ నది పరివాహక ప్రాంతాలలో గల సరస్సుల విస్తరణ పై ఇటీవల ఏ సంస్థ ఉపగ్రహ దేటా అధారిత విశ్లేషణను విడుదల చేసింది?
1. ISRO 2. DRDO
3.CSIR 4.NDMA

**4.** ఇటీవల అర్థిక అభివృద్ధిని ఉత్తేజపరిచేందుకు వాహన దిగుమతి పరిమితులను ఎత్తివేయాలని ఏ దేశం అలోచిస్తోంది?
1. బంగ్లాదేశ్ 2. శ్రీలంక
3. నేపాల్ 4. మయన్మార్

**5.** స్వలింగ సంబంధాలను నేరంగా పరిగణించేచట్టాన్ని ఏదేశ పార్లమెంట్ ఇటీవల అమోదించింది?
1. ఇరాన్ 2. ఇరాక్
3. వియత్నాం 4. ఈజిప్ట్

**6.** ఇటీవల ఏ IIT "పోర్టబుల్ పవర్ టెక్నాలజీ కింద అభివృద్ధి చేసిన తేలికపాటి, కంపాక్ట్ ఇన్వర్టర్ కు పేటెంట్‌ను పొందింది?
1. IIT మద్రాస్
2. IIT పాట్నా
3. IIT కాన్పూర్
4. IIT బాంబే

**7.** ప్రతి సంవత్సరం ఏ రోజును"ప్రపంచ ట్యూనాదేగా "జరుపుకుంటారు?
1. 1 మే 2. 2 మే
3. 3 మే 4. 4 మే

**8.** ప్రపంచంలో అతిపెద్ద విమానాశ్రయం " అల్మక్తూమ్" అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఏనగరం నిర్మిస్తుంది?
1. బొంబాయి 2. దుబాయ్
3. లండన్ 4. న్యూయర్క్

**9.** అదవి మంటల కారణంగా ఇటీవల వార్తల్లో కనిపించిన "భీమ్ తాల్ సరస్సు "ఏ రాష్ట్రంలో ఉంది?
1. గుజరాత్ 2. కేరళ
3. ఉత్తరఖాండ్ 4. పంజాబ్

**10.** IQ Air ప్రకారం" మే **2 2024** నాటికి ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరం గాఏ నగరాన్ని గుర్తించదం జరిగింది?
1. ఖాట్మండు 2. న్యూఢిల్లీ
3. హైదరాబాద్ 4. ముంబై

**11.** ఇటీవల, UPI లాంటి తక్షణ చెల్లింపు సేవలు కోసం NPCI ఏఆఫ్రికాన్దేశంతోఒప్పందం కుదుర్చుకుంది?
1. నమీబియా 2. టాంజనియా
3. కెన్యా 4. నైజీరియా



ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా ఏ నగరాన్ని గుర్తించారు..?

**12.** ఇటీవల "గ్రీన్అస్కార్వ్‌ట్లిగోల్డ్" అవార్డు**2024** ను అందుకున్న వన్యప్రాణి జీవ శాస్త్రవేత్త?
1. తులసిగౌడ
2. పూర్ణిమ దేవి బర్మన్
3. అలీస్గార్గ్
4. అమృతదేవి

**13.** ఇటీవల విడుదలైన OECD నివేదిక ప్రకారం **2024 -25** లో భారత అర్థిక వ్యవస్థ అంచనా వృద్ధిరేటు ఎంత?
1. 5.5% 2. 6.6%
3. 7.2% 4. 7.8%

**14.** ఇటీవల జియోలాజికల్ సర్వే అఫ్ ఇండియా (GSI) అన్వేషకులు మేఘాలయాల్లోని ఏ కొండల్లో పురాతన శిలాజాలను కనుగొన్నారు?
1. దక్షిణ గారో కొండలు
2. తూర్పు ఖాసీ కొండలు
3. పశ్చిమ ఖాసీ కొండలు
4. జైంతీయహిల్స్

**15.** జెరేమియామునలే ఇటీవల ఏ దేశానికి కొత్త ప్రధానమంత్రిగా నియమితులయ్యారు?
1. మాల్దీవులు 2. సోలమన్దీవం
3. మారిషస్ 4. సింగపూర్

**16.** ఇటీవల భారత దేశపు మొట్టమొదటి "అస్ట్రో టూరిజం ప్రచారమైన " నక్షత్ర సభను "ఏ రాష్ట్రం ప్రారంభించింది?
1. ఉత్తరాఖండ్ 2. హర్యానా
3. హిమాచల్ ప్రదేశ్ 4. రాజస్థాన్

**17.** అరావళి పరిధిలో "అక్రమ మైనింగ్ ను నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఇటీవల ఏ రాష్ట్రాన్ని అదేశించింది?
1. గుజరాత్ 2. హర్యానా
3. రాజస్థాన్ 4. పంజాబ్

**18.** ఈ క్రింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?
1. ప్రపంచ నవ్వుల దినోత్సవం ను ప్రతి సంవత్సరం మే మొదటి ఆదివారం నాడు జరుపుకుంటారు.
2. ప్రపంచ నవ్వుల దినోత్సవంను తొలిసారిగా 1998 లోమే10 న ముంబైలో జరుపుకున్నారు
3. 1998లో ప్రపంచవ్యాప్త నవ్వుల యోగ ఉద్యమాన్ని డాక్టర్ మదన్ కటారియా ప్రారంభించారు
4. పైవన్నీ సరైనవే

**19.** వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్ **2024** లో భారత్ యొక్క స్థానం?
1. 159 2. 161
3. 155 4.175

**20.** ప్రపంచంలో టాప్-**10** మిల్లెట్ ఉత్పత్తి చేసే దేశాల జాబితా **(2024)** సంవత్సరానికిగాను ఏ దేశం మొదటి స్థానంలో నిలిచింది?
1. భారతదేశం 2. నైజీరియా
3. చైనా 4. సూడన్

**జవాబులు:**

1)3 2)3 3)1 4)2 5)2 6)2
7)2 8)2 9)3 10)1 11)1 12)2
13)2 14)1 15)2 16)1
17)3 18)4
19)1 20)1



యన్.జగదీష్,
ఫ్యాకల్టీ, S. V అకాడమీ,
తిరుపతి.

## ఏపీ ట్రిపుల్ ఐటీ ప్రవేశాలు..

**ఇంటర్‌తో పాటు 6 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ కోర్సులను అందించేందుకు రాజీవ్ గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. నాణ్యమైన విద్యకు కూరుపేరుగా నిలిచిన ట్రిపుల్ ఐటీలు గ్రామీణ విద్యార్థులకు వరంగా పేర్కొనవచ్చు.**



అంధ్రప్రదేశ్‌లో రాజీవ్ గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వ విద్యాలయం నాలుగు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లను అర్కే వ్యాలీ, నూజివీడు, శ్రీకాకుళం, ఒంగోలులలో నిర్వహిస్తోంది. 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్-బీటెక్ (రెండేళ్ల ఇంటర్, నాలుగేళ్ల బీటెక్) ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 8వ తేదీ ఉదయం 11 గంటల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. జూన్‌లో ప్రవేశాల ప్రక్రియను ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటు న్నారు. జులై నెలలో తరగతులు ప్రారంభమయ్యే లవకాశం ఉంది. అభ్యర్థులు వివరాలను https:// www.rgukt.in వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు.

**మొత్తం 4400 సీట్లు :** నాలుగు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లలో మొత్తం 4,400 సీట్లు భర్తీ చేస్తారు. వీటిలో అంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యార్థులకు 85శాతం సీట్లు కేటాయిస్తారు.

మిగిలిన 15 శాతం సీట్లకు అంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు తెలంగాణ విద్యార్థులు పోటీపడవచ్చు. ఈ సీట్లను తెలంగాణ, ఏపీ విద్యార్థులకు ఓపెన్ మెరిట్ కింద కేటాయిస్తారు.

**అర్హత:**

గుర్తింపు పొందిన బోర్డు నుంచి పదో తరగతి పాసైన విద్యార్థులు మాత్రమే ప్రవేశాలకు అర్హులు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు ప్రాధాన్యం ఉంటుంది. పభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివిన విద్యార్థులకు 4 శాతం డిప్రివేషన్ స్కోర్‌ను జోడించి మెరిట్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తారు.

**రిజర్వేషన్ వివరాలు**

మొత్తం సీట్లలో ఎస్సీలకు 15%,ఎస్టీలకు 6%, బీసీ-ఎ లకు 7%,బీసీ-బీలకు 10%, బీసీ-సీ లకు 1%,బీసీ-డిలకు 7%,బీసీ-ఇలకు 4%,వికలాంగులు (పీహెచ్‌లకు) 5%,సైనికోద్యోగుల పిల్లలకు 2%,ఎన్‌సీసీ 2%, క్రీడాకారులు, స్పోర్ట్స్‌కు చెరో అర శాతం రిజర్వేషన్ కేటాయించారు.

బాలికలకు అన్ని కేటగిరీలలో మూడోవంతు సీట్లు కేటాయించారు.

**ముఖ్యమైన తేదీలు:**

* నోటిఫికేషన్ విడుదల తేదీ: మే 6, 2024
* ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం: మే 8, 2024
* తరగతుల ప్రారంభం: 2024 జులైలో.

### శిల్పకళలో డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులు

టీటీడీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవెంకటేశ్వర సాంప్రదాయ అలయ శిల్ప కళాశాల శిల్పకళ మీద అసక్తి ఉన్న విద్యార్థుల నుంచి ప్రవేశాలకు దరఖాస్తుల అహ్వనిస్తోంది.

* 2024-25 విద్యాసంవత్సరానికి సాంప్రదాయ కళంకారి కళలలో డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశాలకు విద్యార్థుల నుంచి అప్లికేషన్లు ఆహ్వానిస్తోంది.
* 10వ తరగతి పాసైన వాళ్లు ఈ కోర్సులకు అప్లయ్ చేసుకోవచ్చు.
* డిప్లొమా కోర్సు వ్యవధి నాలుగేళ్లు, సర్టిఫికేట్ కోర్సు రెండేళ్ల వ్యవధిగా నిర్ణయించారు.
* దరఖాస్తు ప్రక్రియ మే 1వ తేదీ నుంచి ప్రారంభమైంది. జూన్ 17వ తేదీ వరకు కాలేజీలో అప్లికేషన్లు అందుబాటులో ఉంటాయి.
* పూరించిన దరఖాస్తులను జూన్ 17వ తేదీ సాయంత్రంలోపు కళాశాలలో సమర్పించాలి.
* కోర్సులకు సంబంధించిన పూర్తి వివరాల కోసం https://www.tirumala.org/SVISTA.aspx వెబ్‌సైట్ లేదా కాలేజీ ఆఫీస్ నంబర్లు 0877-2264637, 9866997290 సంప్రదించాలి.

సూర్య

శనివారం | 25 మే 2024

# విధులను జాగ్రత్తగా నిర్వహించాలి

**– జిల్లా కలెక్టర్/ జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన**




**మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి.సృజన**

**కర్నూలు మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎన్నికల కమిషన్ నిబంధల మేరకు కౌంటింగ్ విధులను జాగ్రత్తగా, పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన అధికారును ఆదేశించారు. శుక్రవారం కర్నూలు మండలం దిన్నెదేవరపాడు గ్రామంలోని జీఆర్‌సీ కన్వెన్షన్ హాల్‌లో సాధారణ ఎన్నికలు-2024 కౌంటింగ్ నిర్వహణ కోసం సూపర్‌వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రోఅబ్జర్వర్లకు ఉదయం, సాయంత్రం రెండు సెషన్‌లో 1,17మందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 60టేబుళ్లను ఏర్పాటు చేసి ప్రతి టేబుల్‌కు 10మందిలో ప్రాక్టికల్‌గా ఈవీఎంలలో కొన్ని ఓట్లు వేయించి వాటిని ఎలా లెక్కించాలి అన్న అంశంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 4తేదీన ఉదయం 8గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. కౌంటింగ్ విధులు నిర్వహించే సిబ్బంది కౌంటింగ్ రోజున ఉదయం 7గంటలకే రాయలసీమ యూనివర్సిటీలోని కౌంటింగ్ హాల్ విధుల్లో ఉండాలన్నారు. అందుకుగాను కౌంటింగ్ రోజున ఉదయం 5గంటలకే కలెక్టరేట్ వద్ద సిబ్బంది కోసం బస్సులను ఏర్పాటు చేసి రాయలసీమ యూనివర్సిటీకి చేర్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఉదయం 5.30గంటలకు జరిగే ర్యాండమైజేషన్ ద్వారా కౌంటింగ్ కేంద్రాలలో ఏటేబుల్‌కు కేటాయించబడారనే విషయం తెలుస్తుందన్నారు. ప్రతి కౌంటింగ్ హాల్‌లో పార్లమెంటకు 14టేబుళ్లు, అసెంబ్లీకి 14టేబుళ్లను కేటాయించడం జరి గిందన్నారు. కౌంటింగ్ సమయంలో రౌండ్ వారీగా వివరాలను ఏజెంట్లకు వినపడేలా కౌంటింగ్ సిబ్బంది చదవాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలోఆర్‌వోలు నారపురెడ్డి మౌర్య, శివ్‌నారాయణ్‌శర్మ, భార్గవతేజ, రామలక్ష్మి, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్‌వో మధు సూదన్ రావు, ఆర్‌వోలు చిరంజీవి, రామునాయక్, మురళి, నోడల్ అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, కౌంటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ పోస్టుల పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఈనెల 25వ తేదీ నిర్వహించనున్న డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ పోస్టుల పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీ పరీక్షలపై జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ ఉద్యోగాల భర్తీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు. నంద్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల, ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కళబూశాల, అయ్యలూరు మెట్ట మూడు పరీక్ష కేంద్రాల్లో మొత్తం 605మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. అభ్యర్థులు ఉదయం 7.30నిమిషాల నుంచి 8.15నిమిషాల లోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. 15 నిమిషాల గ్రేస్ పపీరియడ్‌గా 8.30 పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారన్నారు. ఆపై వచ్చిన వారిని ఎట్టి పరిస్థితుల్లో పరీక్ష కేంద్రంలోకి



**సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి**

అనుమతించమని జేసీ తెలిపారు. ఈనెల 25వ తేదీన ఉదయం 9గంటల నుంచి 11.30నిమిషాల వరకు నిర్వహించబడతాయన్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు హాల్‌టిక్కెట్‌తో పాటు ఏదైనా ప్రభుత్వం చేజారి చేయబడిన ఒరిజినల్ ఐడి కార్డ్ తీసుకుని రావాలన్నారు. ఈకార్యక్రమంలో ఎగ్జామ్స్ అబ్జర్వర్స్ షరీఫ్, అసిస్టెంట్ సెక్రటరీ డిల్లేశ్వరరావు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గరుడ వాహనంపై చెన్నకేశవుడు



**గరుడ వాహనంపై చెన్నకేశవుడు**

**అవుకు మేజర్, న్యూస్:** శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారు గరుడ వాహనంపై అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. అందంగా అలంకరించిన పల్లకిలోనూ ఇరువురు దేవేరులతో కలిసి స్వామి వారు గరుడిపై అధిరోహించారు. గరుడ వాహనం సందర్భంగా శ్రీమతి పాసుల మహానందసాని ఏర్పాటు చేసిన బ్రాహ్మణ భోజన కార్యక్రమాన్ని మధ్యాహ్నం నిర్వహించారు. అనంతరం స్వామి వారి గ్రామోత్సవాన్ని



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోవిందిన్నె గ్రామం నుంచి ప్రత్యేకంగా తెప్పించిన తప్పెటలు ఆకర్షణగా నిలిచాయి. పలువురు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ స్వామి వారికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అవుకు రాజవంశీకుడు నంద్యాల త్రివిక్రమ వర్మ , చల్లా తనయుడు చల్లా విఘ్నేశ్వర రెడ్డి తదితరులు హాజరై స్వామి వారిని సేవించుకున్నారు.

# ఎవరి లెక్కలు వారివి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపుపై ఎవరి లెక్కలు వారివే అన్నట్లుగా అంచనాలో పార్టీల నాయకులు నిమగ్న మయ్యారు. బనగానపల్లె నియోజకవర్గంలో గతంలో కంటే ఎక్కువ శాతం పోలింగ్ నమోదు కావడంతో ఆయా పార్టీలకు సంబంధించిన నాయకులు పార్టీ క్యాడర్‌తో పునఃసమీక్ష మీటింగ్ లు ఏర్పాటుచేసుకొని తమ అభ్యర్థులకు సంబంధించిన ఓట్లు ఎలా వచ్చాయో అన్న వాటిపై సమీక్షించి తమ లెక్కలు ఉన్నట్లుగా భావిస్తున్నారు. గ్రామాల వారిగా సమాచారం తెప్పించుకొని మెజారిటీలపై అంచనాలు వేస్తున్నారు. ఇప్పటికే గ్రామాలలో ఎక్కడ చూసిన రాజకీయ చర్చలే మొదలైనాయి. ఏ గ్రామాలలో ఎంత మెజారిటీ వస్తుందన్న వాటిపై కూడా పందెములు జోరుగా సాగుతున్నాయి. వర్గాల వారిగా ఓట్ల శాతాన్ని బట్టి ఏ నాయకుడికి ఎన్ని ఓట్లు పడ్డాయి అన్న సమాచారంతో నాయకులు ఎవరి లెక్కలు వారు వేసుకుంటున్నారు. ఈసారి జరిగిన ఎన్నికలు ఇద్దరి అభ్యర్థుల మధ్య రసవత్తరంగా జరిగిన పోరులో నాయకులు తమ నాయకుడే గెలుస్తారన్న భరోసాతో ఉన్నారు.

# ఓట్ల లెక్కింపు సిబ్బందికి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**– 813మంది కౌంటింగ్ పర్సనల్స్ నియామకం**



**ఓట్ల లెక్కింపుపై చర్చిస్తున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సిబ్బందికి సంబంధించి మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డితో కలిసి కౌంటింగ్ పర్సనల్స్ 1వ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సంబంధించిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా కౌంటింగ్ సిబ్బంది 1వ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామన్నారు. కౌంటింగ్ కోసం 813 మంది కౌంటింగ్ సిబ్బందిని సీపీఎంఎస్ సాఫ్ట్‌వేర్‌లో ఆన్‌లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో మొదటి ర్యాండమైజేషన్‌తో మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆళ్ళగడ్డ, డోన్, నందికొట్కూరు, బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు మల్లికార్జున్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, దాసు, కామేశ్వరరావు, ఎల్ఐసి నెట్‌వర్క్ ఇంజనీర్ నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలి

**– డీఆర్‌వో మధుసూదన్‌రావు**

**కర్నూలు మేజర్‌న్యూస్ ప్రతినిధి :** జిల్లాలో ఏపీపీఎస్సీ శాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించే పరీక్షలలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండ నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్‌రావు సంబంధితాధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని డీఆర్‌వో ఛాంబలో ఏపీపీఎస్సీ నిర్వహించే పరీక్షలకు సంబంధించి సంబంధితాధికారులతో డీఆర్‌వో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 8కేంద్రాల్లో 2,230మంది పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 9గంటల నుంచి 11.30గంటల వరకు ఆన్‌లైన్ ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షలకు హాజరయ్యే వారు ఉదయం 8.30గంటలోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్షలు రాసే అభ్యర్థులు హాల్‌టికెట్‌తోపాటు ఏదైనా ఐడీ ప్రూఫ్ తీసుకరావాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఆర్టీసీ అధికారులు సమయానుకూలంగా బస్సులను నడపాలన్నారు. ఈ సమావేశంలో ఏపీపీఎస్సీ సెక్షన్ ఆఫీసర్ వెంకటరమణ, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ అనిల్‌కుమార్, ఏపీ ఎస్పీడీఎసీఎల్ ఈఈ ఓబులేసు, పోలీసు, ఆర్టీసీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పిడుగు పడి వ్యక్తికి తీవ్రగాయాలు

**పరిస్థితి విషమం ఉండడంతో కర్నూలుకు తరలింపు**



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పిడుగుపాటుకు ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన ఎమ్మిగనూరు పట్టణంలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. పట్టణంలోని ఎం.ఎస్ నగర్ కు చెందిన హనుమంతు అనే యువకుడు తన ద్విచక్ర వాహనంపై వీవర్స్ కాలనీ మైదానంలో వెళుతుండగా ఒకసారిగా ఆయనపై పిడుగు పడింది. హనుమంతుకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు వెంటనే ఆయనకు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యులు పరిశీలించగా హనుమంతు పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నూలు తరలించారు. హమాలీ పని చేస్తున్న హనుమంతుకు గత రెండు నెలల క్రితమే వివాహం అయినట్లు తండ్రి బడేసాబ్ తెలిపారు.

# కౌంటింగ్ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయండి

**– జిల్లాకలెక్టర్/ జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన**



**రిజిస్టర్‌లో సంతకం చేస్తున్న కలెక్టర్ జి.సృజన**

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** కౌంటింగ్ ఏర్పాట్లను త్వరిగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన సంబంధితాధికారులను ఆదేశించారు. శుక్రవారం రాయలసీమ యూనివర్సిటీలోని కంట్రోల్ రూమ్‌లో స్ట్రాంగ్ రూమ్‌ల లైవ్ ఫీడ్‌ను పరిశీలించిన అనంతరం ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా ఇంజనీరింగ్ బ్లాక్, లైబ్రరీ విభాగంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌లను పరిశీలించి సంబంధిత రిజిస్టర్‌లలో సంతకాలు చేశారు. అన్ని కౌంటింగ్ హాళ్ల లోపల, బయట నిర్దేశించిన విధంగా ఏర్పాట్లు పూర్తి కావాలన్నారు. కౌంటింగ్ కోసం ఏర్పాటు చేసిన క్యాబిన్స్ నుంచి ఏజెంట్లతో రౌండ్ల వారీగా సంతకాలు తీసుకునే విధంగా హాల్ ఏర్పాటు చేయాలన్నారు. ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌లనుంచి కౌంటింగ్ హాల్‌కు ఏజెంట్ల సమక్షంలో తీసుకవచ్చే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈవీఎంలను స్ట్రాంగ్‌రూమ్ నుంచి కౌంటింగ్ హాల్‌కు, తిరిగి కౌంటింగ్ హాళ్ల నుంచి స్ట్రాంగ్‌రూమ్‌లకు తీసుక వెళ్లే సిబ్బందికి టీషర్టులను ప్రోక్యూర చేయాలన్నారు. పార్లమెంటు ఈవీఎంలు తీసుకవచ్చే వారికి తెలుపు టీ షర్టులు, అసెంబ్లీ ఈవీఎంలు తీసుకవచ్చే సిబ్బందికి పింక్ టీషర్టులు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వోలు నారపురెడ్డి మౌర్య, రామలక్ష్మి, మురళి, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్‌వో మధుసూదన్‌రావు, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ నాగరాజు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.